పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

# రథాయాత్రకు వెళ్లే ఆటో బోల్తా 14 మందికి గాయాలు.

**గుమ్మలక్ష్మీ ప్రతం జులై 05, పెన్ పవర్.** గుమ్మ లక్ష్మీపురం మండలం,మూలిగూడ గ్రామం నుండి రాయగడ లో జరుగుతున్న రథయాత్ర వేడుకలు ను చూసేందుకు సుమారుగా 14 మంది ఆటోలో శనివారం నాడు ప్రయాణిస్తుండగా,మధ్యాహ్నం 2 గంటల సమయం లో పిప్పలగూడ ప్రధాన ఘాట్ మలుపు వద్ద ఆటో బ్రేక్ ఫెయిల్ అయి అదుపుతప్పి ఆటో బోల్తా పడింది.ఈ సంఘటనలో ఆటోలో ప్రయాణిస్తున్న 14 మందికి గాయాలు తగలగా,ఈ సంఘటన చూసిన స్థానికులు 108 వాహనానికి ఫోన్ చేసి గాయపడినవారిని.ప్రథమ చికిత్స కోసం రేగిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స అనంతరం,14 మందిలో పత్తిక.సుమతి 22స్త్రీ, మరియు పత్తిక.జోగమ్మ 28 స్త్రీ,అనే ఇద్దరికీ కాలు మరియు తలకు బలమైన గాయాలు తగలటంతో మెరుగైన వైద్యం కోసం ఆ ఇద్దరిని108 వాహనం ద్వారా పార్వతీపురం జిల్లా ఆసుపత్రికి తరలించారు, మిగిలిన 12 మంది కి స్వల్ప గాయాలు తగలటంతో రేగిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రథమ చికిత్స అందించారు.



# 10న మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశం..



**కురుపాం / పార్వతీపురం, పెన్ పవర్, జూలై 5** :జిల్లాలో మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశం జూలై 10న జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎ శ్యామ్ ప్రసాద్ తెలిపారు. ప్రజా ప్రతినిధులు, పాఠశాల యాజమాన్య కమిటీలు, పదవ తరగతిలో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులు, పూర్వ విద్యార్థులు తదితరులతో ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించడానికి జిల్లా యంత్రాంగం సన్నాహాలు చేస్తోందన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు తదితర అన్ని మేనేజ్‌మెంట్ విద్యాసంస్థలు నిర్వహించాలన్నారు. జిల్లాలో 1787 విద్యా సంస్థలు ఉన్నాయని, అందులో 1,29,730 మంది విద్యార్థులు చదువుతున్నారని ఆయన చెప్పారు. ఈ మేరకు శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మీడియా ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కార్యాచరణ వివరాలు వెల్లడించారు. పాఠశాలలో చేపట్టిన కార్యకలాపాలు, విద్యార్థుల ప్రగతిని తెలియాలని, తల్లిదండ్రులను సంబంధిత విద్యార్థుల తరగతి గదుల్లో కూర్చోబెట్టాలని ఆయన చెప్పారు. విద్యార్థుల ప్రోగ్రెస్ కార్డ్ ను వివరించడం జరుగుతుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో భాగంగా తల్లిదండ్రులకు భోజనం మరియు క్రీడలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, తల్లికి వందనం (తల్లి నుండి ఆశీర్వాదం తీసుకోవడం) నిర్వహిస్తామని ఆయన అన్నారు. ఉదయం 9 గంటలకు నుండి కార్యక్రమాలు ప్రారంభం అవుతాయని ఆయన చెప్పారు. 11 వరకు విద్యార్థుల ప్రగతిని తెలియజేయడం, తల్లిదండ్రులకు వివిధ క్రీడా పోటీలు నిర్వహించడం జరగాలని అన్నారు. 11 గంటల నుండి సమావేశం నిర్వహించాలని ఆయన సూచించారు. సమావేశంలో అతిథులతో పాటు తల్లిదండ్రులు, పదవ తరగతిలో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులు, పూర్వ విద్యార్థులు తదితరులతో మాట్లాడించి వారి అనుభవాలు తెలుసుకోవాలని సూచించినట్లు ఆయన చెప్పారు. మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ఫ్లెక్సీలో ఎవరి ఫోటోలు ఉండరాదని, ఈ మేరకు ప్రభుత్వం నుండి స్పష్టమైన ఆదేశాలు ఉన్నాయని తెలిపారు. ప్రజా ప్రతినిధులను సమావేశంలో పాల్గొనే విధంగా ఆహ్వానించాలని చెప్పారు. పెద్ద కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందున ప్రతి అంశానికి ప్రత్యేకంగా కమిటీలను ఏర్పాటు చేసుకొని తద్వారా సాఫీగా కార్యక్రమం నిర్వహణకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రాష్ట్రంలో 2.20 కోట్ల మంది తల్లిదండ్రులు మెగా పేరెంట్స్ టీచర్స్ కార్యక్రమంలో పాల్గొంటారని అంచనా ఉందని, ఇది ఒక ప్రపంచ రికార్డుగా ఏర్పడగలదని కలెక్టర్ వివరించారు.
ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యా శాఖ అధికారి వై నాగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# మెగా పేరెంట్స్ డే విజయవంతం చేయాలి

- ఈనెల 10వ తేదీన మెగా పేరెంట్స్ డే
- పాఠశాలలకు రూ. 61 లక్షల నిధులు విడుదల
- పండగ వాతావరణంలో మెగా పేరెంట్స్ డే
- జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్

**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్త వీధి,పెన్ పవర్,జూలై 5** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మెగా తలిదండ్రుల దినోత్సవం విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. మెగా పేరెంట్స్ డే, తల్లికి వందన అమలుపై శనివారం కలెక్టరేట్ లో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 10 తేదీన 2900 పాఠశాలల్లో మెగా పేరెంట్స్ డే నిర్వహిస్తున్నామని స్పష్టం చేసారు. జిల్లా లో 1.07 లక్షల మంది విద్యార్థులు ఉన్నారన్నారు. 2900 పాఠశాలల్లో మెగా పేరెంట్స్ డే నిర్వహణకు రూ.61 లక్షల 11 వేల నిధులు పాఠశాలలకు విడుదల చేసామన్నారు. అన్ని యాజమాన్యాల ప్రభుత్వ పాఠశాలలు, గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలు, గురుకుల పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, ప్రవేటు పాఠశాలల్లో మెగా పేరెంట్స్ డే నిర్వహిస్తున్నామని చెప్పారు. పాఠశాలలను సుందరంగా అలంకరించి విద్యార్థుల తలిదండ్రులను మర్యాదపూర్వకంగా ఆహ్వానించి పండగ వాతావరణంలో పేరెంట్స్ డే జరుగుతుందన్నారు. విద్యార్థుల విద్యా ప్రమాణాలు మెరుగు పరచడానికి తగిన సామర్థ్యాలపై చర్యలు చేపట్టామని చెప్పారు. విద్యార్థుల విద్యా తలిదండ్రుల చర్చించడం జరుగుతుందన్నారు. తలిదండ్రుల దినోత్సవం నిర్వహణలో పాఠశాల మేనేజ్ మెంట్ కమిటీ కీలకంగా వ్యవహరిస్తుందన్నారు. ప్రతీ మండలాలనికి పేరెంట్స్ డే నిర్వహణకు మండల ప్రత్యేకాధికారులను నియమించామని చెప్పారు. విద్యార్థులకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి పాఠశాలల్లో రాష్ట్రీయ స్వాస్థ్య కార్యక్రమాలు అమలు చేయడానికి ప్రణాళికలు రూపొందించామని చెప్పారు. బాలికల రక్షణ, సైబర్ క్రైమ్, ఆరోగ్యం, డ్రగ్స్ వద్దు బ్రో, గంజాయి నిర్మూలనపై అవగాహన కల్పిస్తారన్నారు. తల్లికి వందానం ప్రోత్సాహకాన్ని మొదటి విడతలో 1లక్ష 56 వేల 182 మంది విద్యార్థులకు 1 లక్ష 52 వేల,053 మంది తల్లుల ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. ఆధార్ నంబర్లు, బ్యాంకు ఖాతాలు సక్రమంగా లేనివారికి సరిచేసి రెండవ దశలో ఈనెల 10వ తేదీన తల్లికి వందనం జమ చేయడం జరుగుతుందన్నారు. మెగా పేరెంట్ మీట్లో రంగవల్లులు, క్రీడలు నిర్వహిస్తారని చెప్పారు. అదే విధంగా లక్ష మొక్కలు నాటడం జరుగుతుందన్నారు.

**ఆకాంక్ష జిల్లాకు రూ. 10 కోట్ల నిధులు విడుదల:**

అల్లూరి సీతారామ రాజు ఆకాంక్ష జిల్లా కావడం వలన నీతి ఆయోగ్ రూ.10 కోట్ల నిధులు విడుదల చేసిందన్నారు. ఆయా నిధులను విద్యాభివృద్ధికి వ్యయం చేస్తామన్నారు. జిల్లాలో ఐదు మోడల్ పాఠశాలలను ఏర్పాటు చేసి వాలీబాల్, కబడ్డీ, ఆర్చరీ, అథ్లెటిక్స్, రెజ్లింగ్ తదితర క్రీడలలో శిక్షణ అందిస్తామన్నారు. ప్రత్యేకంగా ఫిజికల్ డైరెక్టర్లను, వ్యాయామ ఉపాధ్యాయులను నియమించి విద్యార్థులకు క్రీడల్లో తగిన శిక్షణ అందించి జాతీయ, అంతార్జాతీయ క్రీడలల్లో పాల్గొని పతకాలు సాధించే విధంగా విద్యార్థులకు శిక్షణ అందిస్తామన్నారు. గతంలో మాదిరిగా సూపర్ 50 తరగతులు నిర్వహిస్తామన్నారు. విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దడానికి శిక్షణ అందిస్తామన్నారు. మనబడి మన భవిష్యత్తు కింద భవనాలు లేని 436 పాఠశాల గుర్తించి రూ.56 కోట్లతో అంచనాలు రూపొందించి ప్రభుత్వానికి ప్రతిపాదించామని అన్నారు. ప్రస్తుతం అత్యవసరంగా మండలానికి మూడు పాఠశాలలను ఎంపిక చేసి మరమ్మతులు చేయడానికి చర్యలు చేపట్టామని చెప్పారు. ఆశ్రమ పాఠశాలల్లో వసతి, నాణ్యమైన భోజన సదుపాయాలు, వైద్య సేవలు, విద్యా ప్రమాణాలు పర్యవేక్షణకు ఐటిడిఏ మోనటరింగ్ సెల్ ఏర్పాటు చేస్తున్నామని స్పష్టం చేసారు. వారపు సంతల్లో ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు చేయిస్తామని అన్నారు.



# మెగా పేరెంట్ – టీచర్ మీటింగ్

- జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, జూలై 5 :** జిల్లాలో గల అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాల ల్లో జులై 10వ తేదీన మెగా పేరెంట్ – టీచర్ మీటింగ్ జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ వెల్లడించారు. శనివారం సా యంత్రం జిల్లా కలెక్టర్ కార్యాలయం విసి హాలు లో కలెక్టర్ మీడియా సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర హెచ్ ఆర్ డి శాఖా మంత్రి ఆదేశాల ప్రకా రం జిల్లా లో సుమారు 1385 ప్రభుత్వ, ప్రేవేటు పాఠశాలలో మెగా పేరెంట్ – టీచర్ మీటింగ్ ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12-35 గంటల వరకు జరుగుతుందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఇద్దరూ తప్పక మెగా పేరెంట్స్ మీటింగ్ లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రతి విద్యార్థి యొక్క అకాడమిక్ రికార్డ్, ట్రాక్ ఎలా ఉంది అనే విషయంపై తల్లి దండ్రులతో చర్చించడం జరుగుతుందన్నారు. క్లాస్ రూమ్ లో పిల్లల యొక్క ప్రవర్తన, ఎక్స్ట్రా కరికులర్ యాక్టివిటీస్,విద్యార్థులతో ముఖా ముఖి కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగు తుందన్నారు. పి టి ఎమ్ లో స్థానిక ప్రజా ప్రతిని ధులు, పూర్వ విద్యార్థులు, ప్రముఖులు , పా ల్గొంటారని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా తల్లికి వందనం పేరుతో విద్యార్థులు వారి తల్లిదండ్రులను సన్మానించడం జరుగుతుంద న్నారు. గతంలో పేరెంట్స్ మీటింగ్ నిర్వహించిన నాటినుండి నేటి వరకు పాఠశాలలో జరిగిన అభివృద్ధి ఇతర కార్యక్రమాలపై మరియు లోపా లపై చర్చించడం జరుగుతుందన్నారు. పాఠశాల లో ఉత్తమ విద్యార్థులతో. అదే విధంగా అతిధు లతో కూడా ఉపన్యాసాలు ఇప్పించడం జరుగు తుందన్నారు. ప్రధానమంత్రి తలపెట్టిన తల్లి పేరుతో పాఠశాల ఆవరణంలో ఒక మొక్క నాట డం జరుగుతుందన్నారు. మెగా పేరెంట్స్ మీటిం గ్ లో వివిధ కార్యక్రమాలు ఉంటాయని, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ద్వారా వి ద్యార్థులు తల్లిదండ్రులు వచ్చిన అతిదులు భోజనం చేస్తారని తెలిపారు.సర్వేపల్లి రాధా కృష్ణ పేరుతో విద్యార్థులకు కిట్స్ ఆడిట్, పంపిణీ వంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుం దన్నారు. అదే రోజున పాఠశాలతో పాటు జిల్లా లో ఉన్న 212 జూనియర్ కాలేజీలలో కూడా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు.
ఈ కార్యక్రమాన్ని పాఠశాలల యాజమాన్యాలు, విద్యార్థుల తల్లిదండ్రులు, పాల్గొని విజయవం తం చేయాలని కలెక్టర్ కోరారు.

# భూ ఆక్రమణలు తొలగింపు పక్కాగా జరగాలి





## జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ ఆదేశం

**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్తవీధి,పెన్ పవర్,జూలై 5:** ప్రభుత్వ భూముల ఆక్రమణలను పక్కాగా తొలగించాలని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్.దినేష్ కుమార్ ఆదేశించారు.శనివారం కలెక్టరేట్ నుండి తాహశీల్దారులు,ఎంపిడిఓల తో భూ ఆక్రమణలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోర్టుకేసుల విషయంలో కోర్టు ఆదేశాల మేరకు వ్యవహరించాలని సూచించారు.ప్రభుత్వ భూములు,బంజరు భూములు, నీటి వనరుల ఆక్రమణలను తొలగింపు చర్యలు చేపట్టాలని సూచించారు.ఆక్రమణదారుకు ముందుగా ఫారం 6, ఫారం 7 నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు.ఆక్రమణల తొలగింపు చర్యలకు జిల్లా కలెక్టర్ లేదా సబ్ కలెక్టర్ల అనుమతులు తీసుకోవాలని స్పష్టం చేసారు. ఆక్రమణదారులు స్వచ్ఛందంగా తొలగిస్తామని ముందుకు వచ్చారని ఆమేరకు క్షేత్ర స్థాయిలో పనులు జరగడం లేదన్నారు.తల్లికి వందన కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందన్నారు. ఈనెల 10 వతేదీన అన్ని యాజమాన్య ప్రభుత్వ పాఠశాలల్లో మెగా పేరెంట్స్ మీట్ నిర్వహించడం జరుగుతోందన్నారు.మెగా పేరెంట్సు మీట్లో ఎంపిడిఓలు, తాహాశీల్దారులు పాల్గొని విజయవంతంగా నిర్వహించాలని పేర్కొన్నారు.ఈ సమావేశంలో డిఆర్ఓ కె. పద్మలత,22 మండలాల తాహాశీల్దారులు, ఎంపిడిఓలు తదితరులు పాల్గొన్నారు.

# 11 వ వార్డ్ లో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం





**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం జూలై 5:**విశాఖ తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు శ్వెలగపూడి రామకృష్ణ బాబు ఆదేశాల మేరకు 11వ వార్డులో "సుపరిపాలన తొలి అడుగు" కార్యక్రమం,వార్డ్ అధ్యక్షులు శ్రీ ముగడ రాజారావు గారు, యూనిట్ ఇంచార్జ్ ఎం.కృష్ణంరాజు గారు ఆధ్వర్యంలో స్వామి వివేకనంద కాలనీ బూత్ నెంబర్ – 43లో కార్యక్రమం జరిగింది,ఈ కార్యక్రమంలో ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం ఏర్పడి 1 సం:రం కాలంలో సూపర్ సిక్స్ లో భాగంగా ప్రజలకు అందిన సంక్షేమ పథకాలు అడిగి తెలుసుకుని ప్రతి ఇంటికి కరపత్రాలను పంచి ప్రజల తాలూకా సమస్యలను సెల్ యాప్ ద్వారా నమోదు చేసి పంపించడం జరిగింది,ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సి.హెచ్. ఆదినారాయణ రాజు, గౌరు నాయుడు, ఫిరోజ్ బాబు, కొల్లి ఎర్రాజీ రావు, సాధికార సభ్యులు మంగ, జోత్స్న, గిరిజ,సత్య మేఘన, తదితరులు పాల్గొన్నారు,

# పది కుటుంబాలకు మార్గదర్శిగా మంత్రి సంధ్యారాణి..




**కురుపాం / సాలూరు, పెన్ పవర్, జూలై 5 :** రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి గుమ్మిడి సంధ్యా రాణి నేను సైతం అంటూ ముందుకు వచ్చి ప్రభుత్వం ప్రకటించిన పి 4 – బంగారు కుటుంబం – మార్గదర్శిలో భాగంగా పది కుటుంబాలకు మార్గదర్శిగా నిలుస్తున్నట్లు ప్రకటించి జిల్లాలోనే మొట్టమొదటి వ్యక్తిగా స్ఫూర్తిదాయకంగా నిలిచారు. సాలూరు మండల పరిషత్ కార్యాలయంలో నియోజక వర్గం కార్యాచరణ ప్రణాళికపై శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మంత్రి సంధ్యారాణి హాజరయ్యారు. గ్రామీణాభివృద్ధి, మౌలిక సదుపాయాల మెరుగుదల, విద్య, ఆరోగ్యం, రవాణా, నీటి సరఫరా, పౌర సేవలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ రంగాల వారీగా అధికారులతో విశ్లేషణాత్మకంగా చర్చించారు. బంగారు కుటుంబం – మార్గదర్శి కార్యక్రమాన్ని గొప్ప మనసుతో ఆలోచించి ముఖ్య మంత్రి అమలులోకి తీసుకువచ్చారని అన్నారు. ఆగస్టు నాటికి 15 లక్షల కుటుంబాలను, ఒక లక్ష మంది మార్గదర్శిగా ఉండుటకు పిలుపునిచ్చారని చెప్పారు. పేదరికం నుండి ఆయా కుటుంబాలను బయటకు తీసుకురావడం కార్యక్రమం లక్ష్యం అని మంత్రి పేర్కొన్నారు. ఆయా కుటుంబాల బాగు కోసం, ఆరోగ్య, ఆర్థిక సుస్థిరత కోసం ఇది ఎంతో దోహదం చేస్తుందని ఆమె అన్నారు. ఉన్నత ఆశయాలు ఉన్నవారు మార్గదర్శిగా ఉండుటకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. మార్గదర్శిగా ఉన్నవారు ధన సహాయం మాత్రమే చేయాల్సిన అవసరం లేదని, వారికి ఉండే విజ్ఞానాన్ని అందించడం, మంచి స్ఫూర్తి కల్పించడం, మంచి అవకాశాలు తెలియజేయడం వంటి అనేక కార్యక్రమాలు చేపట్టి వారి ఉన్నతికి తోడ్పాటు అందించాలని సూచించారు. ఈ సందర్భంగా మంత్రి ఒక ప్రకటన చేస్తూ నియోజకవర్గంలోని 10 కుటుంబాలకు స్వయంగా మార్గదర్శిగా ఉంటామని, వారి ఆర్థిక, మానసిక, సామాజిక అభివృద్ధికి పూర్తిగా కృషి చేస్తామని అన్నారు. నియోజక వర్గంలో ప్రతి మండలం నుండి రెండు కుటుంబాలు, సాలూరు మున్సిపాలిటీ నుండి రెండు కుటుంబాలకు మార్గదర్శిగా ఉంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామ చంద్ర రావు, ఇతర అధికారులు, అనధికారులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర స్వామి ఆలయంలో భారీ అన్న సమారాధన





**గాజువాక: పెన్ పవర్ , జూలై 05**:గరుడాద్రి కొండపై వెలసిన వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రతి శనివారం నిర్వహించే అన్న ప్రసాద వితరణ ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల, ఆలయ చైర్మన్ దొడ్డి రమణ నేతృత్వంలో ఆలయ సేవకులు వారి ఆర్థిక సహాయంతో అన్న ప్రసాద వితరణ జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఉత్తరాంధ్రలో ఉత్తర ద్వారంలో వెలసిన వైకుంఠ వెంకటేశ్వర స్వామి వాంబే కాలనీ వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయం వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఏడు వారాలు నిష్టతోతో పూజ చేసి ఏడు ప్రదర్శనలు స్వామి వారి ఆలయం చుట్టూ తిరిగి ప్రదర్శలు చేసి స్వామివారిని కోరిన కోర్కెలు తీర్చుతారని భక్తులకు ప్రగాఢ నమ్మకం. ఆలయ ప్రధాను అర్చకులు చామర్తి శ్రీనివాస ఆచార్యులు స్వామివారికి ప్రత్యేక అలంకరణ చేసి అభిషేకములు నిర్వహించారు.రేపు తొలి ఏకాదశి సందర్భంగా ఉదయం ఎనిమిది గంటల నుండి ఆలయ ప్రాంగణంలో పేద పండితుల సమక్షంలో తులసి పూజ కార్యక్రమం నిర్వహించబడును కావున భక్తులు యావన్మంది హాజరవ్వాల్సిందిగా నిర్వాహకులు తెలియజేశారు. ఈకార్యక్రమంలో పాండ్రంగి జగరాజ్ ,పెంటకోట రాజు,కొవిరి జానకి, గొరుసు రామలక్ష్మి, దేవి టీచర్, తిప్పల స్వాతి,శరగడం సావిత్రిమ్మ, ఆర్. లత,గవర లక్ష్మి, నాగమణి, హిమజ, పద్మ, భవాని, కుమారి, రమ, గౌరీ, కల, బుజ్జమ్మ, లత,శ్రీలక్ష్మి, చాముండేశ్వరి, సంతోష్ ఆలయ కమిటీ సభ్యులు ఆలయ పోషకులు ఆలయానికి ఆర్థికంగా సహాయం చేసిన భక్తులందరూ పాల్గొన్నారు.



## జిఒ నెంబర్ 51 ప్రతులను దగ్ధం చేసిన ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు.

- హైడ్రో పవర్ ప్రాజెక్టుల అనుమతులు రద్దు చెయ్యకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తాం. అన్న పి బల్దేవ్.




**పెన్ పవర్ హుకుంపేట జూలై5:**అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండలం అనంతగిరి మండలంలోని పెదకోటలో హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణానికి ప్రభుత్వం ఏకపక్షంగా తీసుకువచ్చిన జి ఒ నెంబర్ 51ని రద్దు చేయాలని, ఆదివాసీ గిరిజన సంఘం మండల కమిటి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం జి వో పత్రాలను దగ్దం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాల్దేవ్ మాట్లాడుతూ, ప్రభుత్వం ఆదివాసుల ప్రత్యేక హక్కులు, చట్టాలను తుంగలో తొక్కి 5వ షెడ్యూల్ ప్రాంతంలో గల అనంతగిరి మండలం పెదకోట గ్రామంలో హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణానికి అదానీ కంపెనీకి అనుమతులు మంజూరు చేయడం దుర్మార్గమైన చర్య అని ఆయన మండిపడ్డారు ప్రభుత్వం తక్షణమే. అనుమతులు వెనక్కి తీసుకోవాలని, ఏకపక్షంగా, దొడ్డిదారిన తీసుకువచ్చిన జి ఒ నెంబర్ 51 రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రభుత్వం తీవ్రపరిణామలను ఎదుర్కోక తప్పదని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్ష కార్యదర్శులు,పి.సోమన్న,టి క్రిష్ణరావు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వి లక్ష్మణరావు. వైస్ ఎంపీపీ ఎస్. కొండలరావు సంఘ నాయకులు పి లింగమూర్తి, కె ఆనంద్ కుమార్ కె అప్పారావు తదితరులు పాల్గొన్నారు .

## నాణ్యత లేని. ఎన్ హెచ్ 516ఈ జాతీయ రహదారి పనులు

కొద్ది పాటి వర్షాలకే రూపాన్ని కోల్పోతున్న జాతీయ రహదారి.





**పెన్ పవర్,హుకుంపేట జులై 05** శనివారం హుకుంపేట ప్రధాన రహదారి కి అనుకుని వున్నా నూతన జాతీయ రహదారి నిర్మాణం నాసిరకంగా ఉందని బీజేవైఎం అరకు పార్లమెంట్ నాయకులు ధ్వజమెత్తారు, శనివారం బీజేవైఎం నాయకులు జాతీయ రహదారి నీ పరిశీలించారు, అనంతరం బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మినుముల గోపాల పాత్రుడు మాట్లాడుతూ గిరిజన ప్రాంతాన్ని జాతీయ రహదారులతో అభివృద్ధి చెయ్యాలని కేంద్రం లో నరేంద్ర మోదీ నేతృత్వం లోని భారత ప్రభుత్వం అరకు నుంచి రాజమండ్రి మీదుగా భద్రచలం వరకు జాతీయ రహదారి నిర్మాణం కోసం కోట్ల రూపాయల నిధులు విడుదల చేసిందన్నారు,అధికారుల పర్యవేక్షణ లోపం గా సంబంధిత గుత్తేదారు హుకుంపేట కు అనుకున్న వున్నా జాతీయ రహదారి నీ నాణ్యత లోపం గా నిర్మించారాని ధ్వజమెత్తారు , ఇటీవల కురిసిన చిన్న పాటి వర్షాలకే చాలా చోట్ల రోడ్డు బీటలు వారిందని తెలిపారు, క్వాలిటి కంట్రోల్ అధికారులు ఈ జాతీయ రహదారి నిర్మాణం ను ఒక్కసారి అయినా పరిశీలించారా అనీ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు, జిల్లా కలెక్టర్ స్పందించి నాణ్యత ప్రమాణాలు పాటించని గుత్తేదారు పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు, లేని పక్షం లో జాతీయ రోడ్డు, భవన నిర్మాణ శాఖ మంత్రిత్వ శాఖకు పిర్యాదు చేస్తామని ఆయన.స్పష్టం చేశారు, ఈ కార్యక్రమం లో బీజేవైఎం జిల్లా అధ్యక్షులు గెమ్మెలి కొండ బాబు, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పాంగి మత్స్య కొండ బాబు, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొల్లోరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# విమ్స్ అభివృద్ధి"సామర్థ్యం"తో సాధ్యం

విమ్స్ అభివృద్ధి ఉత్తరాంధ్ర తో పాటు గోదావరి జిల్లాల ప్రజలకు కూడా ఉపయోగమే:ఎంపీ శ్రీ భరత్

విశాఖవిమ్స్ ప్రాంగణంలో సదరం సెంటర్,పలు అభివృద్ధి పనులు ప్రారంభోత్సవం





**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం జూలై 5**:కే, జి హెచ్ కంటే విమ్స్ ఆస్పత్రిలోనే రోగులకు సేవలందించేందుకు సామర్థ్యం ఎక్కువగా ఉందని విశాఖ ఎంపీ శ్రీ భరత్ అన్నారు. శనివారం విమ్స్ ఆసుపత్రి ఆవరణంలో నూతనంగా ఏర్పాటు చేసిన తల సేమియా అవార్డు,సదరం సెంటర్, లిఫ్ట్, దివిస్ లాబరేటరీ సహకారంతో ఏర్పాటుచేసిన మూడు ఆర్వో ప్లాంట్లను ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కే జి హెచ్ విస్తరణ పరంగా చాలా చిన్నదని విమ్స్ ఆస్పత్రిని విస్తరణ చేసేందుకు వీలైనంత స్థలం అందుబాటులో ఉందన్నారు.. విమ్స్ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని విమ్స్ కు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు, మానవ వనరులను సమకూర్చడం జరుగుతుందన్నారు. నగరంలోని దివ్యాంగులకు
సదరం పత్రాలు జారీలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని డిఆర్సి మీటింగ్ లో చర్చలు జరపటం జరిగిందని దీనిపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించి విమ్స్ హాస్పిటల్ లో 30 స్లాట్లతో సదరం క్యాంపును ఏర్పాటు చేయడం జరిగింది.. మొదట విడతలో వారానికి ఒకరోజు మాత్రమే సదరం క్యాంపును ఏర్పాటు చేయటం జరిగిందని భవిష్యత్తులో వారానికి రెండు రోజులు క్యాంపు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. విమ్స్ సామర్థ్యానికి అనుగుణంగా అభివృద్ధి జరగలేదని రాష్ట్ర ప్రభుత్వం సామర్థ్యాన్ని దృష్టిలో పెట్టుకొని విమ్స్ అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందన్నారు. విమ్స్ డైరెక్టర్ రాంబాబు విమ్స్ అభివృద్ధికి విశేషంగా కృషి చేశారని కొనియాడారు.. అయితే విస్తరణ పరంగా విమ్స్ అభివృద్ధికి చేయాల్సింది ఇంకా చాలా ఉందన్నారు..విమ్స్ ఆస్పత్రి విశాఖకే కాకుండా ఉత్తరాంధ్ర గోదావరి జిల్లా ప్రజలకు కూడా ఇక్కడ వైద్యం అందించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి చేస్తామన్నారు. విమ్స్ అభివృద్ధిలో ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు గారు విశేషంగా కృషి చేశారని మరింతగా ఆయన ఆధ్వర్యంలోనే అభివృద్ధి జరగాలని ఆకాంక్షించారు. భావితరాల మంచి కోసం కూటమి ప్రభుత్వం మౌలిక సదుపాయాలతో ఆసుపత్రులను అభివృద్ధి చేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళు గా ముందుకు వెళ్తాము అన్నారు.

**48 లక్షలతో 3 ఆర్ఓ ప్లాంట్లు ఏర్పాటు**

దివిస్ లేబరేటరీ సామాజిక బాధ్యతలో భాగంగా రూ .48 లక్షలతో విమ్స్ హాస్పిటల్ ఆవరణంలో మూడు ఆర్వో ప్లాంట్లను ఏర్పాటు చేయటం అభినందనీయమన్నారు. ఏడాది కాలం పాటు ప్లాంట్ల నిర్వహణ కూడా వారే బాధ్యత తీసుకోవడం హర్షించదగ్గ విషయం అన్నారు.. అనంతరం ప్లాంట్లలు నిర్వహణపై ఆసుపత్రి యజమాన్యం ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.
ఈ కార్యక్రమంలో వెలగపూడి రామకృష్ణ బాబు, విమ్స్ డైరెక్టర్ డాక్టర్ కే రాంబాబు, డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్ కుమార్, దివిస్ లేబరేటరీ జనరల్ మేనేజర్ వైయస్ కోటేశ్వరరావు, మేనేజర్ డి సురేష్ కుమార్, 10 వ వార్డు కార్పొరేటర్ మద్దెల రామలక్ష్మి, 13 వా వార్డ్ కార్పొరేటర్ కెల్లా సునీత తదితరులు పాల్గొన్నారు

## 2200 పాఠశాలలో బేస్ లైన్ ఎగ్జామ్

గిరిజన సంక్షేమ శాఖ డి.డి ఎల్.రజని





**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్త వీధి, పెన్ పవర్,జూలై 5:** జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ ఆదేశాల మేరకు
జిల్లా వ్యాప్తంగా 2200 పాఠశాలల్లో విద్యార్థులకు శనివారం బేస్ లైన్ ఎగ్జామ్ నిర్వహించారు. విద్యార్థులు విద్యా ప్రమాణాలు పరిశీలించి ఎబిసిడి లుగా విభజించి విద్యా ప్రమాణాలు మెరుగుపరుస్తారు. ట్రైనీ కలెక్టర్ కె.చిరంజీవి నాగ వెంకట సాహిత్,గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఎల్.రజని పాడేరు మండలంలోని గిరిజన సంక్షేమ ఇంగ్లీషు మీడియం పాఠశాల,తలారిసింగి ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాల,ఎం. బొడ్డాపుట్టు జిపిఎస్ పాఠశాల, దూరు వీది ఎంపిపి పాఠశాలలో జరుగుతున్న బేస్ లైన్ పరీక్షలను తనిఖీ చేసారు. ఎం.బొడ్డాపుట్టు పాఠశాల విద్యార్థుల కలసి మధ్యాహ్నం భోజనం చేసారు. పరీక్షా పత్రాల మూల్యాంకను సక్రమంగా చేసి విద్యార్థుల స్థాయిలను గుర్తించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు.

## పెంపుడు శునకాలకు రేబిస్ నిరోధక టీకాలు

- జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్.వి.జయరాజు



**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్తవీధి,పెన్ పవర్,జూలై 5 :** ప్రపంచ జూనోసిస్ దినోత్సవం సందర్భంగా ఈనెల 6 వ తేదీన పెంపుడు శునకాలకు రేబిస్ వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్. వి.జయరాజు శనివారం ఒక ప్రకటనలో తెలియ జేసారు. జిల్లాకు 3600 రేజిస్ వ్యాక్సిన్ డోసులను ప్రభుత్వం పంపిణీ చేసిందన్నారు. అన్ని మండల కేంద్రాలలో ఉన్న పశువుల ఆసుపత్రులకు రేబీస్ డోసులు పంపిణీ చేసామన్నారు. పెంపుడు శునకాలు ఉన్న యజమానులు పశువుల ఆసుపత్రులకు తమ శునకాలను తీసుకుని వచ్చి రేబిస్ టీకాలు వేయించాలని కోరారు. అవకాశాన్ని శునకాలను పెంచుతున్న యజమానులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# పాడేరు రోడ్డు విస్తరణపై ఎమ్మెల్యే ధర్నా - ఆక్రమణల తొలగింపుపై కలెక్టర్ హామీ







**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్తవీధి,పెన్ పవర్,జూలై 5:** అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రధాన కేంద్రమైన పాడేరులో రోడ్డు విస్తరణ పనులు ఆపివేయడంపై స్థానిక వైఎస్ఆర్సీపీ ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ రోడ్డుపై ధర్నాకు దిగారు. హైకోర్టు ఆదేశాల మేరకు తొలగింపు కార్యక్రమాలు ప్రారంభించిన అనంతరం అవి కొనసాగకపోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వారం రోజుల పాటు మాత్రమే ఆక్రమణల తొలగింపు జరిగిందని, అనంతరం ఆరు వారాలుగా ఎటువంటి చర్యలు లేకపోవడం విచారకరమని ఎమ్మెల్యే అన్నారు. రోడ్డు విస్తరణ ప్రజల అభిప్రాయం మేరకే జరిగే పని అని, ఇది అభివృద్ధికి కీలకమని పేర్కొన్నారు. పాడేరు పాత బస్టాండ్ వద్ద స్థానికులతో కలిసి నిర్వహించిన ఈ ధర్నా నాలుగు గంటల పాటు కొనసాగింది. ఈ లోపు కురిసిన జోరు వానను కూడా లెక్క చేయకుండా రోడ్డుపైనే వర్షంలో తడుస్తూ భోజనాలు చేశారు. దీంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడి నాలుగు గంటల పాటు వాహనాలు నిలిచిపోయాయి. విషయం తెలుసుకున్న జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ సంఘటనా స్థలానికి చేరుకుని ఆందోళన చేస్తున్న ఎమ్మెల్యే మరియు స్థానికులతో చర్చించారు. వచ్చే సోమవారం కోఆర్డినేషన్ సమావేశం ఏర్పాటు చేసి ఆక్రమణల తొలగింపు కార్యక్రమాన్ని పునఃప్రారంభిస్తామని, హైకోర్టు ఆదేశాల ప్రకారమే అన్ని చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు. జిల్లా కలెక్టర్ హామీకి స్పందించిన ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు ధర్నాను విరమించారు. ఈ ధర్నాలో వైఎస్ఆర్సీపీ మండల అధ్యక్షుడు సిదరి రాంబాబు,మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు వనుగు బసవన్న దొర,కించూరు సర్పంచ్ వంతల రాంబాబు, జిల్లా అధికార ప్రతినిధి సురేష్ కుమార్, పార్టీ సీనియర్ నేత సుబ్రహ్మణ్యం, రుడకోట పంచాయతీ సర్పంచ్ కాతరి సురేష్ కుమార్, మాజీ సర్పంచ్ మినుముల కన్నాపాత్రుడు, నేతలు గంగరాజు, గుల్లేలి లింగమూర్తి, ఈశ్వరరావు, బాబి తదితరులు పాల్గొన్నారు.

# ఏర్నిమాంబా ఆలయానికి రైల్వే స్థలం కేటాయించాలి

- పలుచోట్ల రైల్వే రక్షణ దళం ఏర్పాటు చేయాలి
- పాత పోస్ట్ఆఫీస్ వద్ద అధునాతన సౌకర్యాలతో సాటిలైట్ స్టేషన్ ఏర్పాటు చేయాలి
- జ్ఞానాపురం వద్ద పుట్ బ్రిడ్జ్ ఏర్పాటు చేయాలి
- చిలకపేట మరియు పలు ప్రాంతాల్లో రక్షణ కూడా నిర్మించాలి
- జ్ఞానాపురం వద్ద పుట్ బ్రిడ్జ్ ఏర్పాటు చేయాలి
- రైల్వే కళ్యాణ మండపాలలో సామాన్యులకు అందుబాటు ధరల్లో ధరలు సరళీకరించాలి



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జులై 05** :విశాఖపట్నం పాత పోస్టాఫీసు ఏరియా లో నిరుపయోగము గా నున్న కాంకేర్ కంటైనర్ లోడింగ్ స్టేషన్ ను విశాఖపట్నం పోర్ట్ మరియు స్థానిక నేతల సహకారముతో అన్ని మౌలిక వసతులతో కూడిన సాటిలైట్ రైల్వే స్టేషన్ గా అభివృద్ధి చేసిన యెడల ఆ ప్రాంత ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది మరియు ఆ ప్రాంతము కూడా చాల అభివృద్ధి చెందుతుంది. కావున సాటిలైట్ రైల్వే స్టేషన్ ను మంజూరు చేయవలసినదిగా కోరుచున్నాను మరియు ప్యాసింజర్ రైళ్లను సాటిలైట్ స్టేషన్ వరకు పొడిగించవలసినదిగా కోరుచున్నాను.దక్షిణ నియోజకవర్గం లో రైల్వే పరిసర ప్రాంతాలు నిరుపయోగముగా ఉన్నందున అక్కడ ఉన్న రైల్వే ట్రాక్ లపైనా మరియు ఆపివుంచిన కోచ్ లలో సమీప మురికివాడ ప్రాంతాల యువకులు మాదకద్రవ్యాలను వినియోగిస్తూ ఎన్నో అసాం ఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్నారు. దీనివ లన అక్కడ నివసిస్తున్న ప్రజలు చాల ఇబ్బందు లకు గురి అగుచున్నారు. కావున ప్రజల భద్రత దృష్ట్యా ఈ ప్రాంతంలో రైల్వే రక్షణ దళం ర్ పి ఫ్ లేదా జి ఆర్ పి సిబ్బందిని వెంటనే మోహరిం చాలని కోరుచున్నాను.ఈ రైల్వే ఆస్తి చుట్టూ ఉన్న సరిహద్దు గోడ బాగా పాడైపోయి విరిగి పోయినది, దీనివలన అనధికార వ్యక్తులు సులభంగా చొరబడి ఆ ప్రాంతములో చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు ఉపయోగిస్తున్నారు, ముఖ్యంగా చిలకపేట ప్రాంతంలో సరిహద్దు గోడను పునర్నిర్మించవలసినదిగా కోరుచున్నా ను. ఇంకా అతిక్రమణదారులను నిరోధించడాని కి హెచ్చరిక బోర్డులు, ప్రాంగణం చుట్టూ వీధి దీపాల ఏర్పాటు మరియు సురక్షితమైన ప్రవేశ ద్వారం కూడా ఏర్పాటు చేయవలసినదిగా కోరుచున్నాను.జ్ఞానాపురంలో రైల్వేస్టేషన్ కు అతి సమీపములో నున్న ఎర్నిమాంబ దేవాల యమునకు సుదూర ప్రాంతముల నుండి భక్తులు మ్రొక్కులు చెల్లించుకోవటానికి వస్తున్నందున అక్కడ చాలినంత స్థలము లేనందున భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుచున్నారు కావున భక్తుల సౌకర్యార్ధము గుడికి సమీపాన ఉన్న రైల్వే శాఖకు చెందిన కొంచము స్థలమును దేవాలయమునకు డొనేట్ చేయవలసినదిగా కోరుచున్నాను.విశాఖపట్నం రైల్వేస్టేషన్ పరిసరాలలో తగిన భద్రత లోకపో వటం వలన ఆ ప్రాంతము అంతా గంజాయి మూకలు మరియు ఆకతాయిలు ఆక్రమించి అనేక చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు, దొంగతనా లకు పాల్పడుతూ ప్రయాణికులకు తీవ్ర ఇబ్బం దులకు గురిచేస్తున్నందున తక్షణమే అక్కడ తగినంత భద్రతా సిబ్బంది ని ఏర్పాటు చేయవ లసినదిగా కోరుచున్నాను.రైల్వే కల్యాణమం డపం బుకింగులు ఆన్ లైన్ విధానములో జరు గుతున్నప్పటికీ దానిలో సిబ్బంది అనేక అవక తవకలకు పాల్పడుతున్నారనే ఆరోపణలు వచ్చుచున్నందున వాటిపై తగిన విచారణ జరిపి సరిచేయవలసినదిగా కోరుచున్నాను మరియు కళ్యణమండపము నకు ప్రస్తుతము వసూలు చేస్తున్న అద్దె సామాన్యులకు అందు బాటులో లేనందున వారి సౌలభ్యము కొరకు అద్దెను తగ్గించవలసినదిగా కోరుచున్నాను.

విశాఖపట్నం రైల్వే జోన్ కార్యాలయములకు సంబంధించిన పనులు మరియు ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయవలసినదిగా కోరుచున్నాన విశాఖపట్నం లో పెరిగిన జనాభాకు అనుగుణముగా విశాఖపట్నం మీదుగా ప్రయా ణించే అన్ని రైళ్లలో రిజర్వేషన్ కోటా ను పెంపు దల చేయవలసినదిగా కోరుచున్నాను జ్ఞానా పురం అండర్ గ్రౌండ్ బ్రిడ్జి వద్ద కాంపౌండ్ వాల్ లేకపోవడం వలన అక్కడ నిత్యం అసాం ఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయి , కావు న తక్షణమే రక్షణ గోడ నిర్మించాలని స్థానికులు కోరుచున్నారు. రైల్వే స్టేషన్ వెనుక గేట్ జ్ఞానా పురం రోడ్స్ , ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు నిర్మాణం చేయాలనీ మరియు తగిన సెక్యూరిటీని సిబ్బందిని ఏర్పాటు చేయాలనీ స్థానికులు కోరుచున్నారు.స్థానికులకు రక్షణ కల్పించేం దుకు ప్రహరీ గోడను చావులమదుం బ్రిడ్జి నుండి జనతా బజార్ వరకు నిర్మించవలసినదిగా మనవి.దక్షిణ నియోజకవర్గ ప్రజలు పొల్యూషన్ నుండి నివారణ పొందేదుకు విశాఖ పోర్ట్ ట్రస్ట్ నుండి రేకులు పెంచి తొందరగా ఏరోజుకు అరోజు కార్గోను క్లియర్ చేయవలసినదిగా మనవి. పోర్ట్ అథారిటీ ఏరియాలలో జ్ఞానా పురం, చావులమదుము, అంబెడ్కర్ స్టాట్యూ తగిన సానిటరీ సిబ్బందిని నియమించవలసిన దిగా మనవి. పై అంశాలను పరిగణలో తీసుకొ ని వెంటనే పరిష్కరించవలసిందిగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ సందీప్ కి వినతి పత్రం అందజేశారు..

## 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి



**నర్సీపట్నం, పెన్ పవర్ (జూన్ 05)** :ఈ నెల 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని నర్సీపట్నం ట్యాక్స్ పేయర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కే.త్రిమూర్తులరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం నర్సీపట్నంలో సమ్మె విజయవంతం చేయాలంటూ ప్రచార జాతను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా త్రిమూర్తులరెడ్డి మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం తెచ్చిన లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, 10 గంటల పని పెంపును ఉపసంహరించాలని, స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, అసంఘటితరంగ కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని, విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రభుత్వం రక్షించాలని, రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధర చట్టం చేయాలని, ఉపాధి పని 200 రోజులు రోజుకి 600 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సిఐటియూ ఆధ్వర్యంలో ఈ సమ్మెను నిర్వహిస్తున్నామన్నారు. ఈ సమ్మెలో వివిధ రంగాల కార్మికులు, ఇతర ప్రజానీకం పాల్గని కష్టజీవుల సత్తా చూపించాలన్నారు. నర్సీపట్నం, రోలుగుంట, మాకవరపాలెం, నాతవరం, గొలుగొండ మండలాల్లో ఈ ప్రచార కార్యక్రమం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఈరెల్లి చిరంజీవి, కళాసి కార్మికులు పాల్గొన్నారు.

## పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలంటూ సిపిఐ ధర్నా




**నర్సీపట్నం, పెన్ పవర్ (జూన్ 05)** :పెంచిన విద్యుత్ చార్జీలను తక్షణమే తగ్గించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి మాకిరెడ్డి రామునాయుడు డిమాండ్ చేశారు. విద్యుత్ భారాలు వ్యతిరేకిస్తూ సిపిఐ రాష్ట్ర వ్యాప్త నిరసనలో భాగంగా శనివారం నర్సీపట్నం మున్సిపాలిటీ పెదబడ్డేపల్లి సెంటర్ నుండి ర్యాలీగా బయలు దేరి పెదబొడ్డేపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా రామునాయుడు మాట్లాడుతూ పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని, స్మార్ట్ మీటర్ల బిగించే కార్యక్రమాన్ని వెంటనే ఆపాలని, అదానీతో చేసుకున్న సోలార్ విద్యుత్ ఒప్పందాలు వెంటనే రద్దు చేసుకోవాలని డిమాండ్ చేశారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాలేపల్లి వెంకటరమణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోనే నాలుగు సార్లు విద్యుత్ చార్జీలు పెంచారని, ఈ సర్దుబాటు చార్జీల మొత్తం 15485 కోట్ల రూపాయలు సామాన్య ప్రజానీకంపై మోయలేని భారం పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ భారం రాబోయే 25 సంవత్సరాలకు లక్షా పదివేల కోట్ల రూపాయలు భారం పడుతుందని, కావున సోలార్ విద్యుత్ ఒప్పందాలు వెంటనే విరమించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం సిపిఐ టౌన్, రూరల్ కార్యదర్శులు గొల్లు గురుబాబు, ఎం.లక్ష్మి, జిల్లా సమితి సభ్యులు జి.రాధాకృష్ణ వెలుగుల అర్జునరావు, మేకా భాస్కరరావు, దాసరి భవాని, గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి కూడా అప్పన్న దొర, రైతు సంఘం జిల్లా నాయకులు పులగం రమణాజీ మఠ్రి అప్పలనాయుడు, ప్రజానాట్యమండలి నాయకులు శెట్టి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ముంచంగిపుట్టు నూతన రేంజర్ గా మురళీకృష్ణ

- మండల కేంద్రంలో గల ఫారెస్ట్ రేంజర్ ఆఫీస్ లో నర్సరీ పరిశీలన.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూలై 05.**అల్లూరి జిల్లా, ముంచంగిపుట్టు మండలంలో ఫారెస్ట్ రేంజర్ గా ఎం మురళీకృష్ణ నూతనంగా బాధ్యతలు స్వీకరించారు. రెడ్ సండర్స్ యాంటి స్మగ్లింగ్ టాస్క్ ఫోర్స్ విభాగంలో పనిచేస్తూ తిరుపతి నుండి ముంచంగిపుట్టు రేంజర్ గా బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మండల కేంద్రంలో గల ఫారెస్ట్ రేంజర్ కార్యాలయ ఆవరణములో నర్సరీని పరిశీలించారు. నూతన రేంజర్ గా వచ్చిన మురళీకృష్ణను సిబ్బంది స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎస్ ఓ సిహెచ్ నారాయణ పడాల్, ఎఫ్ఎస్ఓ ఎం కార్తీక్, ఎఫ్ బిఓఎస్ కే శ్రీను, ఎఫ్ బిఓ రామారావు, అనుష తదితరులు పాల్గొన్నారు.

## రాత్రి పారిశుధ్య పనులను ఆకస్మికంగా తనిఖీ జీవీఎంసీ కమిషనర్



**విశాఖ దక్షిణం పెన్ పవర్ జూలై 5 :** నగరంలో పారిశుధ్య పనుల నిర్వహణలో అలసత్వం వహించరాదని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ పేర్కొన్నారు. శుక్రవారం అర్ధరాత్రి ఆయన రామ టాకీస్, సౌత్ జైల్ రోడ్డు, సిరిపు రం ,పాండురంగాపురం, హార్బర్ పార్క్ రోడ్డు తదితర ప్రాంతాలలో పారిశుధ్య పనులను, 15 వ ప్యాకేజీ రాత్రి పారిశుధ్య పనులను ఆకస్మి కంగాతనిఖీ నిర్వహించారు జీవీఎంసీ కమిష నర్ మాట్లాడుతూ నగర సుందరీకరణలో భాగం గా నగరంలో పారిశుధ్య నిర్వహణలో ఆలస త్వం వహించరాదని ప్రజారోగ్య అధికారులను , పారిశుధ్య సిబ్బందిని ఆదేశించారు. పోర్టు రోడ్డు పాండురంగాపురంల తదితర ప్రాంతాలలో పారి శుద్ధ కార్మికుల ఏ ఏ ప్రదేశాలలో ఎంతమంది కార్మికులు విధులను నిర్వహిస్తున్నారో వారి విధి విధానాలను పరిశీలించారు. సౌత్ చైల్డ్ రోడ్డు మార్గంలో 15వ ప్యాకేజీ రాత్రి పారిశుధ్య పను లను తనిఖీ చేసి ,పారిశుధ్య కార్మికులతో మా ట్లాడుతూ నిత్యం రోడ్లపై, ఫుట్పాతలపై వ్యర్థా లు లేకుండా పరిశుభ్రపరిచి నగరాన్ని అందంగా తీర్చిదిద్దేందుకు చిత్తశుద్ధితో విధులు నిర్వహిం చాలని వారికి సూచించారు. నగరంలో ప్రతి రోడ్డులో వ్యర్ధాలు లేకుండా శుభ్ర పరిచి వెనువెం టనే వాటిని డంపింగ్ యార్డ్ కు తరలించాలని అధికారులను ఆదేశించారు.

# బంగారు కుటుంబాలను తీర్చిదిద్దాలి..





**కురుపాం / పార్వతీపురం, పెన్ పవర్, జూలై 5 :** నియోజక వర్గంలో గుర్తించిన బంగారు కుటుంబాలను తీర్చిదిద్దాలని పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి మరియు పార్వతీపురం సబ్ కలెక్టర్ అశు తోష్ శ్రీవాస్తవ అన్నారు. పార్వతీపురం నియోజక వర్గ స్థాయి విజన్ యాక్షన్ ప్లాన్ మరియు బంగారు కుటుంబం – మార్గదర్శి కార్యక్రమంపై శనివారం గిరి మిత్ర సమావేశ మందిరంలో సమావేశం జరిగింది. కుటుంబాలను మార్గదర్శి (గైడ్) తో సమన్వయం చేయాలని ఆయన అన్నారు. ప్రభుత్వం బంగారు కుటుంబాలను ఆన్‌లైన్ ద్వారా ఎంపిక చేసిందని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన అన్నారు. వివిధ రకాల సహాయక కార్యక్రమాలను మార్గదర్శి సహాయంతో అందిండం తద్వారా

కుటుంబాలను పేదరికం నుండి బయటకు తీసుకురావడం కార్యక్రమం లక్ష్యం అన్నారు. కుటుంబంలోని పేదరికాన్ని నిర్మూలించడానికి ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని అత్యంత ప్రాధాన్యతతో చేపట్టిందని ఆయన అన్నారు. కుటుంబం ఒక నిర్దిష్ట స్థాయికి చేరుకునే వరకు నిరంతర మద్దతు మరియు సమన్వయం చేయాలని ఆయన చెప్పారు. కుటుంబ అవసరాలను తెలుసుకోవడానికి మార్గదర్శితో సమన్వయం చేసుకోవడానికి కుటుంబాల అవసరాలను తెలుసుకొనుటకు సర్వేను నిర్వహించాలని ఆదేశించారు. ఇళ్లను మార్గదర్శితో మ్యాప్ చేయాలని ఆయన అన్నారు.

పార్వతీపురం శాసన సభ్యులు బోనెల విజయ చంద్ర మాట్లాడుతూ ప్రతి కుటుంబం సమాజంలో గౌరవంగా బ్రతకాలన్నారు. అందుకు ఆర్థికంగా ముందంజ వేయాలని, ఆయా కుటుంబాలకు అవసరమైన చేయుత అందించి పరిపుష్టి పొందుటకు కృషి చేయాలని సూచించారు.

ఈ సమావేశంలో డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ ఎం సుధారాణి, తదితరులు పాల్గొన్నారు.

## సురక్షిత ప్రసవమే ధ్యేయంగా గర్భిణిలకు వైద్య సేవలందించాలి






డిఎంహెచ్ఓ డాక్టర్ భాస్కరరావు...

**కురుపాం / పార్వతీపురం, పెన్ పవర్, జూలై 5,**మాతా,శిశు ఆరోగ్యంపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. భాస్కరరావు ఆదేశించారు. ఆశా నోడల్ అధికారులకు శనివారం ఎన్జీఓ హోం లో నిర్వహించిన సమావేశంలో డాక్టర్ భాస్కరరావు మాతాశిశు ఆరోగ్య సేవలపై సమీక్షించారు. ఆర్సిహెచ్ మాతాశిశు నమోదులో ఏఎన్ఎం,ఆశా పనితీరు విశ్లేషించాలని, ఈ ఆశా యాప్ లో సూచికల వివరాలు పరిశీలించాలన్నారు. గర్భిణీలకు హిమోగ్లోబిన్, షుగరు పరీక్షలు(జిడిఎం), బిపి,క్షయ,సిఫిలిస్,ఈసిజీ పరీక్షలు తప్పనిసరని అన్నారు.గత సంవత్సర సేవలపై విశ్లేషించి పురోగతి దిశగా కృషి చేయాలన్నారు. రక్తహీనత గుర్తించిన గర్భిణీ,బాలింతలకు నివారణపై,సికిల్ సెల్ ఎనీమియా పరీక్షలపై దృష్టి సారించాలన్నారు.అన్ని పిహెచ్సీ ల్లో ప్రసవాలు తప్పనిసరిగా జరగాలన్నారు. పిహెచ్సీ ల వారీగా డెలివరీ నివేదికలను ప్రతీ నెలా సమీక్షిస్తామని అన్నారు.గిరిశిఖర,మారుమూల ప్రాంత గర్భిణీలను వసతి గృహాల్లో ముందస్తుగా చేర్చాలన్నారు.గర్భిణీ నమోదు ప్రక్రియ నుండి ప్రసవానంతరం వరకు పూర్తి స్థాయి ఆరోగ్య పరీక్షలు,పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం అధికారులు డాక్టర్ టి. జగన్మోహన్,డా రఘు,డా వినోద్,డా కౌశిక్,డిపిహెచ్ఎన్ఓ ఉషారాణి,డిపిఓ లీలారాణి తదితరులు పాల్గొన్నారు.

## దమ్ము శ్రీనివాసరావు సేవలను అభినందించిన కార్పొరేటర్ రాపర్తి కన్నా



**గోపాలపట్నం, పెన్ పవర్, జూలై 5** : జీవీఎంసీ కార్మికుడు దమ్ము శ్రీనివాసరావు సేవలను జీవీఎంసీ 93వ వార్డు కార్పొరేటర్ రాపర్తి కన్నా అభినందించారు. తన వార్డు కార్యాలయంలో జీవీఎంసీ కార్మికుడు దమ్ము శ్రీనివాసరావు ఒక చూపులేకపోయినా విధుల్లో చేస్తున్న సేవలు ప్లాస్టిక్ నిషేధంపై వాహనంపై సొంతంగా మెగా ఫోన్ ఏర్పాటు చేసుకొని, ప్రజలకు గత 6 నెలలుగా అవగాహన కల్పిస్తున్న శ్రీనివాసరావుని కార్పొరేటర్ కన్నా తన కార్యాలయంలో పుష్పగుచ్ఛంతో అభినందనలు తెలియజేశారు. అంతేకాకుండా వైద్యఖర్చులు నిమిత్తం రూ.2 వేలు రూపాయలు సహాయం అందించి, 93వ వార్డులో కూడా ప్లాస్టిక్ నిషేధంపై తనవంతుగా ప్రజలకు అవగాహనా కల్పిస్తానని తెలిపారు

## మలేరియా నియంత్రణకు విస్తృతంగా చర్యలు..

- గంబూషియా చేపలను విడుదల చేసిన..
- డిఎంహెచ్ఓ డాక్టర్ భాస్కరరావు..



**కురుపాం / పార్వతీపురం, పెన్ పవర్, జూలై 5:** జిల్లాలో మలేరియా నియంత్రణ ధ్యేయంగా లక్ష గంబూషియా చేపలను మొదటి విడతగా సరఫరా చేశామని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. భాస్కరరావు అన్నారు. ఈ మేరకు కొత్తవలస చెరువులో శనివారం ఆయన గంబూషియా చేపలను విడుదల చేశారు. జిల్లాలో ముందుగా గుర్తించిన 178 చెరువుల్లో విడుదల చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో డాక్టర్ భాస్కరరావు మాట్లాడుతూ చెరువులో ఉన్న దోమల లార్వా లు తినడం గంబూషియా చేపల ప్రత్యేకత అని తెలిపారు.తద్వారా మలేరియా,డెంగ్యూ లకు కారణమైన దోమల వృద్ధి కుంటుపడుతుందన్నారు. ఇప్పటికే 915 గ్రామాల్లో ఐఆర్ఎస్ మొదటి దశ స్ప్రేయింగ్ పూర్తి చేశామని,ప్రస్తుతం రెండో విడత జిల్లా వ్యాప్తంగా కొనసాగుతుందన్నారు. వైద్య సిబ్బంది క్షేత్ర స్థాయిలో అప్రమత్తంగా ఉంటూ జ్వర నిర్ధారణ పరీక్షలు,మందులు అందుబాటులో ఉంచాలన్నారు.ఎప్పటికపుడు ఫీవర్ సర్వే చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్సీడి%డ%ఆర్బిఎస్కె జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్మోహనరావు,ఏఎంఓ సూర్యనారాయణ,కన్సల్టెంట్ రామచంద్ర,సూపర్వైజర్ జయగౌడ్,వైద్య సిబ్బంది సుజాత,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్ లో 116 కేసులు రాజీ...




**కురుపాం / పార్వతీపురం, పెన్ పవర్, జులై 5:** జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో 116 కేసులను ఇరువురి అంగీకారంతో రాజీ చేయడం జరిగిందని రెండవ అదనపు జిల్లా జడ్జి ఎస్. దామోదరరావు అన్నారు. శనివారం జిల్లా కోర్టు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కోర్టుల్లో పెండింగ్ లో ఉన్న కేసులను సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవడానికి లోక్ అదాలత్ మంచి మార్గదర్శిగా ఉపయోగపడుతుందన్నారు. సివిల్, రాజీ పడదగిన క్రిమినల్ కేసులు, మోటార్ ప్రమాద పరిహార కేసులు, ఇతర వివాదాలను పరిష్కరించడం శుభ పరిణామమని పేర్కొన్నారు. కక్షిదారులు రాజీ చేసుకోవడం వల్ల ఖర్చులు తగ్గుతాయని, మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు. సంవత్సరాల తరబడి కోర్టుల చుట్టూ తిరిగేకన్నా కేసులను సామరస్యం పరిష్కరించుకుని రాజీ చేసుకోవడమే ఉత్తమ మార్గమని తెలిపారు. కోర్టుకు ఎటువంటి ఫీజు చెల్లించకుండా, కేసులు రాజీ చేసుకోవచ్చని సూచించారు. కోర్టులో పెండింగ్‌లో ఉన్న కేసులు పరిష్కారమైతే కోర్టుకు మొదట చెల్లించిన రుసుమును కక్షిదారులకు కోర్ట్ తిరిగి చెల్లిస్తుందన్నారు.

లోక్ అదాలత్ లో బాధితులకు న్యాయం త్వరగా లభించే అవకాశం ఉంటుందన్నారు. లోక్ అదాలత్ లో సుమారు రూ: 18,24,808 విలువైన కేసులలో రాజీ చేయడం జరిగిందని వివరించారు. అమలు దావాలు -16 చెక్ బౌన్స్ కేసులు - 03, ఐ.పి.సి కేసులు 60, మైంటెనెన్సు కేసు 1, డైవర్స్ కేస్ 1, మోటారు ఆక్సిడెంట్ కేసులు 03, విలువ రూ:11,65,000, సివిల్ దావాలు 04, విలువ రూ: 4,74,800, ఎక్సైజ్ కేసులు - 28, విలువ రూ: 1,85,108, ప్రిలిటిగేషన్ కేసులు -1, ప్రిలిటిగేషన్ కేసులో ఆస్తి వివాదంలో కూతురు తల్లిపై వేసిన కేసులో కుమార్తెకు ఆరు ఎకరముల భూమిని తల్లి ద్వారా ఇప్పించడం జరిగిందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ జె.సౌమ్యా జాస్పిన్, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కె. చంద్ర కుమార్, బార్ ప్రెసిడెంట్ ఎన్. శ్రీనివాస రావు లోక్ అదాలత్ సభ్యులు, అధిక సంఖ్యలో కాక్షిదారులు పాల్గొన్నారు.

## ప్రజలకు విద్య, వైద్యం సంపూర్ణంగా అందాలి.

అరకు ఎమ్మెల్యే మత్యలింగం.



**అరకులో పెన్ పవర్ 5:** అరకులోయ అసెంబ్లీ నియోజకవర్గం విజన్ యాక్షన్ ప్లాన్ ప్రత్యేక సమావేశంలో హాజరైన చైర్మన్ అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గిరిజన ప్రాంతంలో గిరిజన ప్రజలకు విద్యా, వైద్యం సంపూర్ణంగా అందేలా కృషి చేయాలని వాటిపై ప్రత్యేక ప్రణాళికలు తయారు చేయాలని ఆదేశించారు. గిరిజన ప్రాంతంలో రోడ్డు, మంచినీరు వంటి మౌలిక సదుపాయాలు కల్పన కోరకు విజన్ యాక్షన్ ప్లాన్ లో ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చెయ్యాలని పేర్కొన్నారు. గిరిజన చట్టాలు, హక్కులు పటిష్ఠంగా అమల జరిగేలా కృషి చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో విజన్ యాక్షన్ ప్లాన్ స్పెషల్ అధికారి అల్లూరి జిల్లా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్. విజయనగరం జోనల్ ఆర్టీసీ చైర్మన్. సియ్యారి ధోన్ను. మండలాల ఎంపీడీఓలు, తహసీల్దారులు, విజన్ ఆక్షన్ ప్లాన్ వైస్ చైర్మన్లు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు, మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## సుంకరమెట్టలో సుపరిపాలనలో తొలి అడుగు

- అరకులోయ టిడిపి ఇంచార్జ్ దొన్నుదొర.



**అరకులోయ పెన్ పవర్ 5:** మండలం సుంకరమెట్ట పంచాయతీలో సుపరిపాలన తొలి అడుగు ప్రభుత్వ పథకాలపై అవగాహన నిర్వహిస్తున్నామని. అరకులోయ నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ దొన్నుదొర శనివారం ఒక పత్రిక ప్రకటనలు పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా శనివారం సుపరిపాలనలో తొలి అడుగు అరకు మండలం సుంకరమెట్ట పంచాయతీ సుంకర మెట్ట, పెద్ద గంగుడి గ్రామంలో నిర్వహించారు. సియ్యారి దొన్ను దొర నియోజకవర్గ పరిశీలకులు కరణం శివరామకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రతి ఇంటికి చేకూరిన మేలును వివరించారు... ప్రజలు ఇంకా ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్తులో ప్రభుత్వం తీసుకురాబోతుందన్న పథకాలను అభివృద్ధి పై అవగాహన కల్పించారు. దీనిలో భాగంగా పెద్ద గంగుడి గ్రామంలో ట్రైబల్ వెల్ఫేర్ ప్రాథమిక పాఠశాలను పరిశీలించారు. పాఠశాల పూర్తిస్థాయిలో శిథిలావస్థకు చేరుకున్న విషయాన్ని అక్కడ ఉపాధ్యాయులు దొన్నుదొరకు తెలియజేశారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పాఠశాల నూతన భవన నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరారు. సానుకూలంగా స్పందించిన భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేసేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బోరీ బోరీ లక్ష్మి. పెదలబుడు వైస్ సూపర్ సర్పంచ్ పాడి చందు, సుంకరమెట్ట గ్రామ కమిటీ అధ్యక్షుడు కొర్ర సంజీవరావు, భూత్ ఇన్చార్జి పెట్టెలి రాజ్ కుమార్. మాడగాడ పంచాయతీ ఉప అధ్యక్షుడు మజ్జి అప్పలస్వామి, కిలో సిద్దు, వంతల వెంకట్రావు, క్లస్టర్ ఇన్చార్జి బూత్ ఇన్చార్జులు మరియు టిడిపి నాయకులు బిజెపి నాయకులు జనసేన నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# పరిశుభ్రత పారిశుద్ధ్యం పై సదస్సు.

మండల పరిషత్ అభివృద్ధి అధికారి లవరాజు.



**అరకులోయ పెన్ పవర్ 5:** రక్షిత మంచినీరుపై అవగాహన కలిగి ఉండాలని. నిత్యం పరిశుభ్రత పారిశుద్ధ్యం చెత్త సేకరణపై ప్రజలకు అవగాహన ఉండాలని. అరకులోయ మండల అభివృద్ధి అధికారి లవరాజు శనివారం ఒక పత్రిక ప్రకటనలో ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రత్యేక పారిశుద్ధ్య నిర్వహణ ప్రతి రోజు చెత్త సేకరణ. వర్షాకాలంలో ప్రజలు త్రాగనీరుపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు పై మండల పరిషత్తు అభివృద్ధి అధికారి లవరాజు, ఉప మండల అభివృద్ధి అధికారి కేఏవి సత్యనారాయణ ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. మండలలో పంచాయతీ కార్యదర్శులు అందరూ కలిసి గన్నెల పంచాయతీలో అమలుగూడ,గన్నెల,ఆర్కేనగర్, గ్రామాలను సందర్శించి అక్కడ గ్రామస్తులకు ప్రతిరోజు చెత్త సేకరణ కోసం గ్రామాలు పరిశుభ్రంగా ఉంచుట కోసం, వర్షాకాలం అయినందున వర్ష కాలంలో వచ్చే పలు రకాల వ్యాధులు వాటికి గల కారణాలు వారికి తెలిపారు., త్రాగునీరును ప్రతి ఒక్కరూ కాచి చల్లార్చిన నీరు మాత్రమే త్రాగాలని,దీని ద్వారా వచ్చే డెంగ్యూ,మలేరియా టైఫాయిడ్,కలరా, నీటి ద్వారా వచ్చే వ్యాధుల బారిన పడకుండా ఆరోగ్యాన్ని కాపాడు కోవలసిందిగా గ్రామాల్లోసదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కించాయిపుట్టులో "సుపరిపాలనలో తొలి అడుగు"

ముంచంగిపుట్టు మండల టిడిపి అధ్యక్షురాలు కే సన్యాసమ్మ.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూలై 05:** మండలంలో గల కించాయిపుట్టు పంచాయితీ గ్రామాలలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహించమని మండల టీడీపి అధ్యక్షురాలు కిల్లో సన్యాసమ్మ అన్నారు. ఈ సందర్భంగా శనివారం ఆమె మాట్లాడుతూ.. ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ సీవేరీ దొన్నుదొర ఆదేశాల మేరకు మండలంలో గల కించాయిపుట్టు పంచాయతీలో ఇంటింకి తిరిగి "సుపరిపాలన తొలి అడుగు" కార్యక్రమం నిర్వహించామని, ఇంటింటికి "సుపరిపాలనలో తొలి అడుగు" కరపత్రం పంచుతూ, ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించామన్నారు. ఈ కార్యక్రమంలో టీడిపి ప్రధాన కార్యదర్శి సామల బాబుజీరావు, క్లస్టర్ ఇంచార్జ్ కొచ్చో కామరాజు, తెలుగు రైతు అధ్యక్షులు కిముడు ఉర్ధోబ్, ఎల్ సిద్దేశ్వర రావు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కేజీహెచ్ ఏవోగా జి. సత్యనారాయణ బాధ్యతలు స్వీకరణ



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జులై 05 :** కింగ్ జార్జ్ ఆసుపత్రి పరిపాలన విభాగ అధికా రి(ఏవో)గా జి.సత్యనారాయణ నియమితుల య్యారు. ఈ మేరకు శనివారం ఆయన బాధ్య తలు స్వీకరించారు. ప్రస్తుతం ఇక్కడ పనిచేస్తు న్న ఏవో మంగరాజు సాధారణ బదిలీల్లో భాగం గా శ్రీకాకుళం రిమ్స్ కు వెళ్లారు. ప్రస్తుతం కేజీహె చ్ మేనేజర్ గా విధులు నిర్వహిస్తున్న సత్యనా రాయణకు తాజాగా జరిగిన పదోన్నత లభించ డంతో కేజీహెచ్ లోనే అవకాశం లభించింది. ఈ సందర్భంగా ఏవో గా బాధ్యతలు స్వీకరించిన సత్యనారాయణ కేజీహెచ్ సూపర్డెంట్ డాక్టర్ ఐ. వాణి, అడ్మినిస్ట్రేటర్ బి.వి రమణ లను మర్యా దపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కార్యా లయ ఉద్యోగులు, సిబ్బంది తదితరలు ప్రత్యే కంగా కలిసి ఏవో సత్యనారాయణకు అభినం దనలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కేజిహెచ్ అసిస్టెంట్ డైరెక్టర్ బిఎస్ సుమతి, అకౌంటెంట్ శ్రీనివాసచారి, చీఫ్ డైటీషియన్ రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## సార్వత్రిక సమ్మెలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని జయప్రదం చెయ్యాలి..



**కురుపాం, పెన్ పవర్, జులై -05,** జూలై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు అన్ని వర్గాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి కొల్లి గంగునాయుడు పిలుపునిచ్చారు.

శనివారం మండల కేంద్రంలో గల రావాడ కాంప్లెక్స్ వద్ద సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. తిరుపతిరావు తో కలిసి పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చే నుండి కార్మికులు సాధించుకున్న 42 చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దుచేసి నాలుగు లేబర్ కోడులుగా ఏర్పాటు చేసి పనిగంటలను 8 నుంచి 12 వరకు పెంచి కార్మికుల హక్కులను కాలరాస్తు కార్మికులకు పనికి తగ్గ వేతనాలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నాదని ఈ లేబర్ కోట్లు వల్ల కార్మికులు వారి హక్కుల కోసం కనీసం సమ్మె, ధర్నా, సంఘాలు పెట్టుకునే హక్కు కూడా కోల్పోతున్నారని అంతేకాకుండా ఉపాధి హామీ చట్టాన్ని,1/70 చట్టాన్ని పూర్తిగా నీరుగారుస్తూ గిరిజన ప్రాంతంలో అటవీ హక్కులు చట్టాన్ని కూడా తుంగలో తొక్కి కార్పొరేటర్లకు అటవీని ధారధత్తం చేయడానికి చూస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం నిమ్మక నీరు ఎత్తినట్లు వ్యవహరిస్తూ కేంద్ర ప్రభుత్వానికి మద్దతు ఇవ్వడంలో ముందుగా ఉందని,వ్యవసాయ చట్టాలు ను తీసుకు వచ్చి వ్యవసాయాన్ని, రైతులు ను కార్పొరేట్ లు కు ఎప్పుచెప్పడానికి చూస్తున్నారని

కావున కార్మికుల హక్కుల, రైతు వ్యవసాయ కార్మిక ల, గిరిజన ల హక్కులు సాధన కోసం

జూలై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు సిపిఎం పార్టీ మన్యం జిల్లా కమిటీ

సంపూర్ణ మద్దతు ఇస్తుందని అలాగే కార్మికులు, కర్షకులు అన్ని రకాల వర్గాల ప్రజలు ఈ సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## స్వర్ణాంధ్ర సాధనకు సంకల్పంతో కలిసి నడుద్దాం.





- పేదరికాన్ని జయించేందుకు పి-4 ఫౌండేషన్ చక్కని వేదికగా నిలుస్తుంది.
- స్వర్ణాంధ్ర ఏ 2047, జిల్లా, నియోజవర్గ ప్రణాళికలపై ప్రజా ప్రతినిధులతో జరిగిన సమీక్షలో కలెక్టర్

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, విశాఖపట్టణం, జూలై 05 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పీ4 విధానం అమలులో, ఆచరణలో అందరూ కలిసి రావాలని, సంపూర్ణ సహకారం అందించటం ద్వారా స్వర్ణాంధ్ర సాధనలో భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. సమాజంలో దిగువ స్థాయిలో ఉన్న 20 శాతం ప్రజలను ఆర్థిక బలోపేతం చేసి చేసి పేదరికం లేని సమాజాన్ని స్థాపిద్దామని పిలుపునిచ్చారు. స్వర్ణాంధ్ర ఏ 2047, జిల్లా, నియోజవర్గ స్థాయి ప్రణాళికలపై శనివారం సాయంత్రం కలెక్టరేట్ మీటింగు హాలులో కలెక్టర్ అధ్యక్షతన సమీక్షా సమావేశం జరిగింది. దీనిలో జిల్లాకు చెందిన ప్రజా ప్రతిని ధులు ఎంపీ శ్రీభరత్, ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాస రావు, నుంచి వెలగపూడి రామకృష్ణబాబు, విష్ణుకుమార్ రాజు, పంచకర్ల రమేశ్ బాబు, వంశీకృష్ణ శ్రీనివాస్, వీఎంఆర్డీఏ ఛైర్మన్ ప్రణవ్ గోపాల్, డీసీసీబీ ఛైర్మన్ కోన తాతారావులు భాగస్వామ్యమయ్యారు. కలెక్టర్ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర ఏ 2047 విజన్లో భాగం గా పీ-4 విధానం అమలవుతుందని, అభివృద్ధి చెందిన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను తీర్చిదిద్దేలా కార్యాచ రణ ఉందని తెలిపారు. సమాజంలో దిగువ స్థాయిలో ఉన్న 20 శాతం మంది ప్రజలను పైకి తీసుకొచ్చేందుకు ఉన్నత స్థాయిలో ఉన్న ప్రజలు ముందుకు రావాల్సి ఉందని, అలా చేసినట్లయితే ఆర్థిక అసమానతలు తొలగిపో తాయి, స్వర్ణాంధ్ర సాకారం అవుతుందని పేర్కొ న్నారు. కార్యక్రమ పర్యవేక్షణకు ఇన్ఛార్జి మంత్రి అధ్యక్షతన జిల్లా స్థాయిలో కమిటీ ఉంటుందని అందులో ఆయన ఛైర్మన్ గా, ఎంపీ వైస్ ఛైర్మన్ గా కొనసాగుతారని, జిల్లా కలెక్టర్ మెంబర్ సెక్రటరీగా, సీపీవో మెంబర్ కన్వీనర్ గా, ఎమ్మెల్సీ,ఎమ్మెల్యేలు, ఇతర ప్రజా ప్రతినిధులు సభ్యులుగా ఉంటారని వివరించారు. పంచా యతీ, పరిశ్రమలు, స్వచ్ఛంద సంస్థల నుంచి కూడా ప్రతినిధులు ఉంటారని పేర్కొన్నారు. అలాగే నియోజకవర్గ స్థాయి కమిటీలో స్థానిక ఎమ్మెల్యే ఛైర్మన్ గా, స్పెషల్ ఆఫీసర్ మెంబర్ సెక్రటరీగా, ఎంపీడీవోలు, జోనల్ కమిషనర్లు, వివిధ విభాగాల అధికారులు సభ్యులుగా ఉంటారని వెల్లడించారు. పీ-4 విధానం అమల్లో భాగంగా జిల్లాలో ఇప్పటి వరకు 73 వేల బంగా రు కటుంబాలను గుర్తించామని, వారిని మార్గద ర్శకులకు అనుసంధానం చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. మార్గదర్శి - బంగారు కటుంబం పీ-4 ఫౌండేషన్ విధివిధానాల్లో భాగంగా జిల్లా లో ప్రత్యేక కార్యాచరణ రూపొందించి ముందు కు సాగనున్నామని, దీనిలో ప్రజా ప్రతినిధులు, అధికారులు కలిసి పని చేయాల్సి ఉందని పేర్కొ న్నారు. ఆర్థిక సమ్మిళిత విధానాలను అవలంబి స్తూ, సామాజిక అభివృద్ధి సాధించాలని, దానికి గాను అన్ని వర్గాల ప్రజలకు ప్రతి ఒక్కరూ మార్గ దర్శకులగా నిలవాలని ప్రజా ప్రతినిధులను విజ్ఞ ప్తి చేశారు. ప్రాథమిక, ద్వితీయ, తృతీయ రంగాల్లో పురోగాతి సాధించేలా, ఉత్తమ ఫలితాలు వ చ్చేలా ఒకరికొకరు సహకారం అందించుకోవా లని, పీ-4 ద్వారా పేదరికాన్ని జయించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ముందుగా ప్రభుత్వయంత్రాంగం నుంచి చేయాల్సింది. చేయాలిస్వర్ణాంధ్ర సాధనలో భాగంగా పేద ప్రజలకు ముందుగా ప్రభుత్వ యంత్రాంగం నుంచి అందాల్సిన సా యాన్ని అందించాలి. తర్వాత మిగిలిన వర్గాల నుంచి సాయం తీసుకోవాలని ప్రజా ప్రతినిధులు సూచించారు. గతంలో చేసిన సర్వేలో వివరాలు సరిగ్గా లేవని, పీ-4 విధానం పటిష్టంగా అమల య్యేలా మరొక్క సారి సర్వే చేయాలని, పక్కా వివరాలను సేకరించాల్సి ఉందని అభిప్రాయప డ్డారు. స్వచ్ఛంద సంస్థలు, పారిశ్రామికవేత్తలు, సమాజంలో ఆర్థికంగా స్థిరపడిన వారి నుంచి సహాయం తీసుకొని పీ-4 విధానాన్ని పక్కాగా అమలు చేద్దామని, స్వర్ణాంధ్ర కలల సాకారాన్ని నిజం చేద్దామని ప్రజా ప్రతినిధులంతా పేర్కొ న్నారు. అనంతరం అధికారులు, సామాజిక వేత్తల నుంచి సలహాలు, అభిప్రాయాలు సేక రించారు. భవిష్యత్తులో మరొక్క సారి సమా వేశమై పూర్తి స్థాయి కార్యాచరణ, ఆచరణపై మరింతగా ముందుకు వెళ్దామని పేర్కొన్నారు. వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు, పారిశ్రామికవేత్తలు, సీఐఐ ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తదిరులు సమావేశంలో పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ జగన్నాథుని మారు రథయాత్ర..





**కురుపాం / జియ్యమ్మవలస, పెన్ పవర్, జులై -5:**
పార్వతీపురం మన్యం జిల్లా జి ఎం వలస మండలం చినమేరంగి గ్రామంలో శ్రీ జగన్నాథ స్వామి మారు రథయాత్ర మహోత్సవం శనివారం నాడు అత్యంత వైభవపేతంగా జరిగింది ఆలయ వంశపారంపర్య ధర్మకర్తలు శత్రుచర్ల వంశీయులు మొదటి పూజ చేయడం ఆనవాయితీ మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు శత్రుచర్ల విజయరామరాజు శ్రీ జగన్నాథుని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు బలరామస్వామి సుభద్ర జగన్నాథ స్వామి విగ్రహాలను మేళతాళాలతో ఊరేగింపుగా రథం పైకి తీసుకువచ్చారు ఈ యాత్ర మహోత్సవంలో వందలాది మంది భక్తులు పాల్గొన్నారు వర్షాలు సక్రమంగా కురవాలని పంటలు పండాలని ఈ ప్రాంత రైతులు ముఖ్యంగా శ్రీ జగన్నాథ స్వామిని వేడుకోవడం ఆనవాయితీగా వస్తుంది రైతులకు శ్రీ జగన్నాథ స్వామిపై పూర్తి నమ్మకం గుండిచ మండపం నుండి రథంపై విగ్రహాలను ఊరేగింపుగా శ్రీ జగన్నాథ స్వామి దేవాలయానికి తీసుకువచ్చారు అనంతరం శ్రీ జగన్నాథ స్వామి లక్ష్మీదేవిల మధ్య సంవాదం పురాణ కాలక్షేపం జరిగింది.

# నియోజకవర్గ అభివృద్ధి కి ప్రణాళికలు సిద్ధం చేయాలి...





**కురుపాం, పెన్ పవర్, జులై -05,**నియోజకవర్గ ప్రత్యేక అధికారి ,ఎస్ డి.సి భద్రగిరి ధర్మారెడ్డి అధ్యక్షతన కురుపాం నియోజకవర్గ అభివృద్ధి కార్యచరణ ప్రణాలిక సమావేశం నిర్వహించారు. శనివారం మద్యాహ్నం మండల పరిషత్ సమావే మందిరం లో నియోజకవర్గ ప్రత్యేక అధికారి ధర్మచంద్రా రెడ్డి అధ్యక్షత న జరిగిన సమావేశంలో నియోజకవర్గంలో ఐదు మండలాల్లో వికసిత భారత్-స్వర్ణాంధ్ర-2047 కార్యక్రమం అమలు, ఎదురౌతున్నసమస్యలు ,ఇంకా ఏఏ సేవలు అమలు చేస్తే మంచిది ,ప్రజలు అవసరాల ను తీర్చేందుకు ఎలాంటి సర్వే అవసరం ఎంపీడీవో లను అడిగి తెలుసుకున్నారు. యస్ సొసైటీ కార్యదర్శి షేక్ గౌస్ గిరిజన ప్రాంతాల్లో పలు సమస్యలు సమావేశం ద్రుష్టి కి తీసుకుని వచ్చారు. ఈ వికసిత భారత్-స్వర్ణాంధ్ర-2047 నియోజకవర్గ అభివృద్ధి ప్రణాళిక కమిటీ కీ స్థానిక ఎమ్మెల్యే చైర్మన్ గా నియోజకవర్గ ప్రత్యేక అధికారి కన్వీనర్ గా ,ఐదు మండలాల్లో ప్రత్యేక అధికారులు మెంబర్లగా ఉంటారని తెలిపారు. ఐసిడిఎస్ మన్యం జిల్లా పిడి డా:దుర్గా చక్రవర్తి ,ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ ఎ.మణిరాజ్ ,ఐదు మండలాల ఎంపీడీవో లు ,తహశీల్దార్ లు ,ఈఓఆర్డీ వెంకటనాయుడు , వివిధ ఇంజనీరింగ్ శాఖ ల అధికారులు ,ఎంఈఒ లు ,పంచాయతీ కార్యదర్శి లు పాల్గొన్నారు

# దోమల లార్వాను నాశనం చేసే గంభూషియ చేపలు విడుదల



**గుమ్మ లక్ష్మీపురం జూలై 05.పెన్ పవర్.** మండలం,లో రేగిడి,దుడ్డుఖల్లు,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో గల గ్రామాలు:-రేగిడి, రాయగడజమ్ము,గౌటివాడ, లండగౌర్లి,రస్తాకుంటుబాయి, మరియు దుడ్డుఖల్లు ప్రాథమిక పరిధిలో గల గ్రామాలు:-దొరకిక్కువ, బుడ్డెంఖర్జ,కొత్తవలస, విశ్వనాధపురం,దాదుపురం, మేదరగండ తదితర గ్రామాల్లో గల,గ్రామానికి దగ్గరలో ఉన్న చెరువులు మరియు నీరు నిల్వ ఉన్న ప్రదేశాల్లో దోమల లార్వా ను నాశనం చేసే గంభూషియ చేపలను వదిలే కార్యక్రమం,మన్యం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వారు,మరియు జిల్లా మలేరియా అధికారి వారి ఆదేశాల మేరకు రెండు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు:-ప్రవీణ్ కుమార్, శైలజ స్వాతి,శంకరరావు, ప్రదీప్ కుమార్,వారి ఆధ్వర్యంలో శనివారం నాడు చేపలను విడుదల చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ఎం.పి.హెచ్.ఈ.ఓ:- సత్యరాజు,హెల్త్ సూపర్వైజర్:-ఎస్.రమణ, మలేరియా టెక్నికల్ సూపర్వైజర్:-పి.రాజశేఖర్, హెల్త్ అసిస్టెంట్లు:-జి.రాజేష్ వి.రమేష్,పి గోవిందరావు,పి. రాధాకృష్ణ,ఏ.ఎన్.ఎం. కళావతి,పుష్ప,మరియు ఆశా వర్కర్లు,తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ కి పుష్పగుచ్చాలు

### కాఫీ బోర్డ్ మెంబర్ జైతి ప్రభాకర్.



**చింతపల్లి పెన్ పవర్ జూలై 5:**-భారతీయ జనతా పార్టీ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు యంగ్ డైనమిక్ లీడర్, పూర్వ ఏబీపీ బీజేవైఎం జాతీయ కార్యదర్శి మాజీ ఉత్తరాంధ్ర గ్రేట్ ఎమ్మెల్సీ పూలకు వంశీ నాగేంద్ర మాధవ్ గారిని సెంట్రల్ కాఫీ బోర్డ్ మెంబర్ జైతి ప్రభాకర్ విశాఖపట్నంలోని ఆయన స్వగృహంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు .ఈ సందర్భంగా ప్రభాకర్ శనివారం విలేకరులతో మాట్లాడుతూ అల్లూరి జిల్లాలు 11 మండలాల్లో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని రానున్న రోజుల్లో స్థానిక ఎలక్షన్లో అత్యధిక జడ్పిటిసిలు ఎంపీటీసీలు సర్పంచులు వార్డు మెంబర్లు గెలిపించుకొని పార్టీ బలోపేతానికి కృషి చేయాలని తెలిపారు అన్నారు. పార్టీ యొక్క సమస్త గత నిర్మాణానికి అందరూ కృషి చేయాలని సుదీర్ఘంగా చర్చినట్లు జరిగిందన్నారు అలాగే పార్టీలో ఉన్న ప్రతి ఒక్కరు పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలని రాష్ట్ర అధ్యక్షులు సూచించారు అన్నారు. పార్టీలు కష్టించి పనిచేసే వారికి సముచిత స్థానం గౌరవం దక్కుతుందని మాధవ్ తెలిపారు అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ ఎస్టీ మోర్చా ఉత్తరాంధ్ర జోనల్ ఇన్చార్జి లకే భాస్కరరావు, గూడెం కొత్తవీధి మండల భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యదర్శి చల్లంగి అచ్యుత్, బిజెపి ఎస్టి మోర్చా సోషల్ మీడియా కో కన్వీనర్ నందోలు శివకుమార్ తదితరులు పాల్గొన్నారు

# తొలి పావంచ వద్ద కూలిన రేకుల షెడ్డు



- అధికారుల నిర్లక్ష్యంతో మరోమారు అపశృతి

**సింహాచలం, పెన్ పవర్, జూలై 5 :** శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం, సింహాచలం గిరి ప్రదక్షిణకు జరుగుతున్న ఏర్పాట్లలో మరో మారు అధికారుల నిర్లక్ష్యంతో తొలి పావంచ వద్ద రేకుల షెడ్డు కూలి అపశృతి జరిగింది. గతంలో శ్రీ స్వామివారి నిజరూప దర్శనం కోసం వచ్చిన భక్తులు గోడ కూలడంతో మృతి చెందిన సంఘటన మరువకముందే అలాంటి సంఘటనే మళ్లీ పునరావృతం అవ్వడంతో భక్తులు ఆందోళన తలెత్తుతుంది. సింహాచలం చరిత్రలో ఇంతవరకు ఎన్నడూ జరగని సంఘటన సంభవించినా అధికారుల్లో ఎలాంటి మార్పు రాలేదు. కలెక్టర్ నేతృత్వంలో జరిగిన అనేక సమావేశాలు నిర్వహించినా అధికారుల్లో మాత్రం నిర్లక్ష్యం వీడ లేదు. భక్తుల ప్రాణాలు పోతున్న అధికారుల్లో చిత్తశుద్ధి లేదని తెలుస్తుంది. ఈనెల తొమ్మిదో తేదీన ఆషాడ శుద్ధ తదియనాడు భక్తులు గిరి ప్రదక్షణ చేయడం ఆనవాయితీ. ఈసారి 5 లక్షల మంది భక్తులు గిరి ప్రదక్షణలో పాల్గొంటారని అధికారులు అంచనా వేశారు. ఇలాంటి నేపథ్యంలో ఎంతో కట్టుదిట్టంగా ఏర్పాట్లు చేయవలసి ఉందని, అంతేకాకుండా భక్తులు నడిచే మార్గంలో టెంట్లు, బారికేడ్లపై దృష్టి సారించవలసి ఉంది. అయితే శనివారం ఎలాంటి గాలులు లేకపోయినా స్వామి వారి తొలి పావంచ వద్ద ఏర్పాటు చేసిన రేకుల షెడ్డు అకస్మాత్తుగా కూలిపోయింది. అయితే ఆ సమయంలో ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. షెడ్డు నిర్మాణం కోసం ఏర్పాటు చేసిన ఐరన్ పోల్స్ కింద కాంక్రీట్ వేయకపోవడంతో బరువు ఎక్కువై రేకుల షెడ్డు కూలిపోయింది. అధికారుల నిర్లక్ష్యం వల్ల కాంట్రాక్టర్ కంటితుడుపు పనులు చేసినట్లు అర్థమవుతోంది. అధికారులు కూడా టెంట్లు పరిశీలించకుండా ఉన్నారనే ఆరోపణలున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఏర్పాట్లపై ప్రత్యేక పర్యవేక్షణ చేసి, భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.

## టీడీపీ యువనేత మౌర్య సింహ ఆధ్వర్యంలోసుపరిపాలన కార్యక్రమం







**గోపాలపట్నం, పెన్ పవర్, జూలై 5 :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు 91వ వార్డు, గోపాలపట్నం, రామకృష్ణనగర్లో ప్రభుత్వం విప్, పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే పెథకంశెట్టి గణబాబు తనయుడు, టీడీపీ యువనేత మౌర్య సింహ ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భముగా ఇంటింటికి తిరిగి, గడిచిన గత సంవత్సరంలో చేసిన అభివృద్ధి, అందించిన సంక్షేమ ఫలాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో 91 వ వార్డు అధ్యక్షులు నారపిన్ని సత్తిరాజు, నరవ అనూష, అల్లం రమేష్, ఉప్పెటి శివ, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, అధ్యక్షులు, కార్యదర్శులు మరియు మహిళా నాయకులు, కార్యకర్తలు, బూత్ ఇంచార్జ్ లు, స్థానికులు పలువురు పాల్గొన్నారు.

## అంగరంగ వైభముగా స్వామివారి నిత్య కల్యాణం







**సింహాచలం, పెన్ పవర్, జూలై 5 :** ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి నిత్య కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండపంలో అధిష్టింపజేశారు. నిత్య కళ్యాణములో పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అనంతరముస్వామివారి అంతరాలయ దర్శనం కల్పించారు.

## క్షేత్ర స్థాయిలో సమాచార వ్యవస్థను ఏర్పాటు చేయాలి






### విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్,

**క్రైమ్ బ్యూరో ,పెన్ పవర్,విజయనగరం, జులై 05 :**జిల్లా పోలీసుశాఖలో క్రియాశీలకమైన స్పెషల్ బ్రాంచ్ విభాగంలో పని చేస్తున్న పోలీసు అధికారులు, సిబ్బంది తో జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, జూలై 5న జిల్లా పోలీసు కార్యాలయం లో సమావేశమై, వారు క్షేత్ర స్థాయిలో నిర్వహిం చాల్సిన విధులపై దిశా నిర్దేశం చేసారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, మాట్లాడుతూ - శాంతిభద్రతల పరిరక్షణలోస్పెషల్ బ్రాంచ్ పోలీసుల పనితీరు చాలా క్రియాశీలకమన్నారు. కావున, ఎస్బి సిబ్బంది క్షేత్ర స్థాయిలో ముందస్తు సమాచారంను సేకరిం చేందుకు సమాచార వ్యవస్థను మెరుగుపర్చు కోవాలన్నారు. క్షేత్ర స్థాయిలో జరుగుతున్న అసాంఘిక కార్యకలాపాలు,రాజకీయ వివా దాలు, కక్షలు, భూతగాదాలు, గ్రూపుల గురించి సమాచారం ముందస్తుగా సేకరించాలన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే సంఘటన లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, వాటిని ముందుగా గుర్తించి, సమాచారాన్ని ఉన్నతాధికారులకు అందించాలన్నారు. తద్వారా శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా చర్యలు చేపట్టేఅవకాశం ఉంటుందన్నారు. సాంకేతికతను వినియోగించు కొని ప్రతీ అంశం పట్ల విషయ పరిజ్ఞానంను మెరుగుపర్చు కొనేందుకు స్పెషల్ బ్రాంచ్ పోలీ సు సిబ్బంది కృషి చెయ్యాలన్నారు. ప్రజలతో నిత్యం మమేకమవుతూ, ఇతర శాఖల అధికా రులు, సిబ్బందితో సమన్వయం పని చేయాలని ఎస్పీ సిబ్బందికి జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ సూచించారు.ఈ సమావేశంలో ఎస్బీ సిఐలు ఎ.వి.లీలారావు, ఆర్.వి.ఆర్.కే.చౌదరి, ఎస్ఐ సత్యన్నారాయణ మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాలకు వంట పాత్రలు అందజేసిన పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు





**గోపాలపట్నం, పెన్ పవర్, జూలై 5 :** పశ్చిమ నియోజకవర్గంలో ఉన్న అంగన్వాడి కేంద్రాలకు ఇండక్షన్ స్టవ్స్, పాత్రలు, ప్రీ స్కూల్ పిల్లలకు పిపి 1, పిపి2 తెలుగు, ఇంగ్లీష్, మ్యాథ్స్, వర్క్ బుక్స్ ప్రభుత్వ విప్, పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే పెతకం శెట్టి గణబాబు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ అర్బన్ కే నీలిమ, ఏసీడిపిఓ జి సరిత, సూపర్వైజర్ జ్యోతి, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## కంచరపాలెం సిఐగా బాధ్యతలు స్వీకరించిన రవికుమార్



**కంచరపాలెం, పెన్ పవర్, జూలై 5 :** కంచరపాలెం, పోలీస్ స్టేషన్ లాండ్ ఆర్డర్ సిఐగా కె రవికుమార్ పూర్తి స్థాయి బాధ్యతలను స్వీకరించారు. సిసిఎస్ సిఐగా ఉన్న ఈయన గత కొన్ని రోజులగా ఇక్కడ ఇంచార్జ్ సిఐగా పనిచేస్తున్నారు. ఈ మేరకు విశాఖ నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి కంచరపాలెం సిఐగా పూర్తి స్థాయి బాధ్యతలను అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా సీఐ రవికుమార్ మాట్లాడుతూ గంజాయి వినియోగంపై ఉక్కుపాదం మోపుతానన్నారు. రౌడీ షీటర్ల కదలికలపై ప్రత్యేక నిఘా ఉంటుందన్నారు. జ్ఞానాపురం రైల్వే స్టేషన్ చెక్పోస్ట్ వద్ద గంజాయి అక్రమ రవాణా జరగకుండా రైల్వే పోలీసుల సహకారంతో నిరంతరం తనిఖీలు చేపడతామని తెలిపారు. శాంతి భద్రత విషయంలో రాజీ లేకుండా పనిచేస్తామని స్నేహపూర్వకమైన పోలీసింగ్ కు అధిక ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. కంచరపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# గత అను భవాలను దృష్టిలో ఉంచుకొని పక్కా ఏర్పాట్లు





- సమన్వయంతో,విజయవంతంగా సింహగిరి ప్రదక్షిణ
- ప్రజా ప్రతినిధులతో కలిసి ఏర్పాట్లపై సమీక్షించి న జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, జూలై 05** :శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామివారి దేవస్థానం ఆధ్వర్యంలో జులై 09, 10వ తేదీల్లో నిర్వహించే సింహాచలం గిరి ప్రదక్షిణ కార్యక్రమాన్ని సమన్వయంతో విజయవంతంగా నిర్వహిద్దామని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. ఈ మేరకు స్థానిక కలెక్టరేట్ మీటింగు హాలులో శుక్రవారం జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధులు, అధికారులతో ప్రత్యేకంగా ఏర్పాట్లపై సమీక్షించా రు. ముందుగా జిల్లా యంత్రాంగం తరపున చేసిన ఏర్పాట్లను ప్రజా ప్రతినిధులకు వివరిం చారు. జులై 09వ తేదీ తెల్లవారు ఝాము నుంచి 10 సాయంత్రం వరకు కొండదిగువ తొలిపావంచా వద్ద భక్తులను, ట్రాఫిక్ క్రమబద్ధీ కరణకు పోలీస్ బందోబస్తు, పోలీస్ శిబిరాలు, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ ఏర్పాటు చేశామని, క్యూ లైన్లు, రద్దీ ప్రదేశాల వద్ద ఎటువంటి అవాంఛనీ య సంఘటనలు, తోపులాటలు లేకుండా గట్టి బందోబస్తును ఏర్పాటు చేస్తున్నామని వెల్లడిం చారు. ఇప్పటికే రెండు సార్లు ఏర్పాట్లపై సమీ క్షించామని చెప్పారు. 5-6 లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున ప్రతి 200 మీటర్లకు ఒకటి చొప్పున మొత్తం 132 తాగు నీటి పాయింట్లు, 500 మరుగు దొడ్లు, ఆరు కంట్రోల్ రూమ్లు, 5 చోట్ల పబ్లిక్ అడ్రస్ సిస్టం, 32 వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి 18 నెట్ వర్కింగ్ ఆసుపత్రులకు వాటిని అనుసంధానం చేస్తున్నా మని, 18 అంబులెన్సులను అందుబాటులో ఉంచుతున్నామని పేర్కొన్నారు. ప్రతి టాయిలె ట్ వద్ద పారిశుధ్య కార్మికుడు, సూపర్ వైజర్ ఉండేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రద్దీ ప్రదేశాల్లో ప్రాథమికంగా 190 ఎల్.ఈ.డి. లైట్లు వేస్తున్నామని, అప్పూఘర్ వద్ద 5 బోట్ల ను, 60 మంది గజ ఈతగాళ్లను ఉంచుతున్నా మని చెప్పారు. నిరంతరాయంగా విద్యుత్ సర ఫరా ఉండేలా చర్యలు చేపట్టామని, 9 జనరే టర్లను సిద్ధం చేసుకున్నామని వెల్లడించారు. ముందు జాగ్రత్త చర్యగా 09, 10వ తేదీల్లో మద్యం షాపులను మూయించేస్తున్నామని చెప్పారు. భక్తుల సౌకర్యార్ధం 50 ఉచిత బస్సు సర్వీసులను నడుపుతున్నామని పేర్కొన్నారు. స్వామివారి కొండపై అగ్నిమాపక యంత్రం, ఫైర్ నియంత్రిక పరికరాలతో పాటు అదనపు సిబ్బం దిని అందుబాటులో ఉంచుతున్నామని వివ రించారు. రహదారిలో ఉండే పాఠశాలలు, కళ్యా ణ మండపాల్లో మొత్తం 14 చోట్ల విశ్రాంతి ప్రాంతాలను గుర్తించామని చెప్పారు. చెట్ల కొమ్మ లను తొలగించి, విద్యుత్ తీగలు వేలాడకుండా చర్యలు చేపడుతున్నామని, ఈ మేరకు అన్ని విభాగాల అధికారులకు ఆదేశాలు జారీ చేశా మని కలెక్టర్ వివరించారు. టాయిలెట్లకు నీరు సరఫరా చేసేందుకు గాను 50 ట్యాంకులను సిద్ధం చేశామన్నారు. అత్యవసర పరిస్థితుల్లో సహాయం కొరకు యాప్ ను కూడా అందుబాటు లోకి తీసుకొస్తామని చెప్పారు. అడవివరం నుంచి ఫైనాపిల్ కాలనీ వరకు ఉండే ప్రాంతవా సుల సౌకర్యార్ధం గిరి ప్రదక్షిణ రోజు మధ్యాహ్నం 2.00 గంటల వరకు తొలిపావంచాకు చేరుకు నేందుకు వీలుగా ప్రత్యేక బస్సులను నడుపు తామని పేర్కొన్నారు. 13 ప్రాంతాల్లో పార్కింగు సదుపాయం కల్పిస్తున్నామని వెల్లడించారు.

**గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని పక్కా ఏర్పాట్లు చేయాలి,ప్రజా ప్రతినిధులు**

ఈ సమావేశంలో భాగస్వామ్యమైన ఎంపీ భరత్, ఎమ్మెల్యేలు వెలగపూడి రామకృష్ణ బాబు, విష్ణుకుమార్ రాజు, పంచకర్ల రమేశ్ బాబు, వంశీకృష్ణ శ్రీనివాస్, వీఎంఆర్డీఏ ఛైర్మన్ ప్రణవ్ గోపాల్, డీసీసీబీ ఛైర్మన్ కోన తాతా రావు, ఏపీ ఆయిల్స్ అండ్ సీడ్స్ కార్పొరేషన్ ఛైర్మన్ గండి బాబ్జీ ఇతర ప్రతినిధులు మాట్లా డుతూ భక్తులకు ఇబ్బంది లేకుండా పక్కా ఏర్పాట్లు చేయాలని సూచించారు. గత అను భవాలను దృష్టిలో ఉంచుకొని జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. సింహాచలం మెట్ల మార్గంలో నాచు పట్టిందని, మార్గంలో మొక్క లు, చెట్ల కొమ్మలు పెరిగిపోయాయని చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. సాయినగర్ వద్ద బారికేడింగ్ పెట్టడం వల్ల ఆ ప్రాంత ప్రజలకు ఇబ్బంది కలుగుతుందని, దారి ఉంచాలని పోలీసులకు సూచించారు. భక్తులు సేదతీ రేందుకు విశ్రాంతి శిబిరాలు ఏర్పాటు చేయాల ని, దారిలో ఇబ్బంది లేకుండా హైమాస్ లైట్లు, తాగునీటి పాయింట్లు, వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని విన్నవించారు. 09వ తేదీ మధ్యాహ్నం 2.00 గంటలకు ప్రచార రథం ప్రారంభం,ఆలయ ప్రధాన పూజారి, ఆలయ ఈవో వేంద్ర త్రినాథరావులు మాట్లాడుతూ కార్యక్రమం జరిగే తీరును వివరించారు. 09వ తేదీ మధ్యాహ్నం 2.00 గంటలకు తొలిపావంచా వద్ద అనువంశిక ధర్మకర్త అశోక్ గజపతి చేతుల మీదుగా ప్రచార రథం ప్రారంభమవు తుందని తెలిపారు. జులై రాత్రి 10 నుంచి 11 గంటల మధ్యలో రథం ఆలయానికి చేరుకుం టుందని, స్వామివారి పవళింపు సేవ, ఇతర లాంఛనాల అనంతరం ఉదయం 5.00 గంటల నుంచి స్వామివారి దర్శనాలు ప్రారంభమవు తాయని పేర్కొన్నారు. 10వ తేదీ సాయంత్రం 4.00 గంటల వరకు దర్శనాలు కొనసాగుతా యని, 4.00 నుంచి 5.30 గంటల వరకు పవళింపు సేవ, తర్వాత 5.30 నుంచి 7.00 గంటల వరకు దర్శనాలు ఉంటాయని వివరించారు.

ఈ సమావేశంలో దేవాదాయ శాఖ జేసీ రామచంద్ర మోహన్, సీపీ శంఖబ్రత బాగ్చీ, డీసీపీలు అజిత, మేరీ ప్రశాంతి, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, ఆలయ ఈవో వేంద్ర త్రినాథరావు, ఏఈవోలు, ఇతర విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచితంగా రైతులకువేగవతి రాగి మినీ కిట్స్ పంపిణీ.

- మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్



**చింతపల్లి పెన్ పవర్ జూలై 5:**-జాతీయ ఆహార భద్రత పథకంలో భాగంగా అధిక దిగుబడి అధిక పోషకాలు నిచ్చే ఇంద్రావతి వేగవతి రాగి మినీ కిడ్స్ ను రైతు భరోసా కేంద్రాల ద్వారా మండలంలోని ఆదర్శ రైతులకు 100% రాయితీపై పంపిణీ చేస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ రైతులకు 100% రాయితీపై ఈ రెండు రకాల సాగును ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. 2003 కిడ్స్ ను మండలంలోని 2003 మంది రైతులకు 100% రాయితీపై అందిస్తున్నామన్నారు. ఇంద్రావతిలో క్యాల్షియం ఐరన్ జింక్ వంటి పోషకాలు అధికంగా ఉంటాయని పోషక లోపంతో బాధపడుతున్న వారు ఈ పంట సాగు చేసి ఆహారంగా తీసుకోవడం ద్వారా మంచి ఆరోగ్యాన్ని పొందవచ్చు అన్నారు. ఇటువంటి సదవకాశాన్ని గిరి రైతులు అందిపుచ్చుకొని పంటను సాగు చేసి ఈ విత్తనాలను అభివృద్ధి చేసి వీటి సాగును పెంచాలని వ్యవసాయ అధికారి కోరారు. ఈ రెండు రకాల విత్తనాలు ఖరీఫ్ మరియు రబీ సాగుకు అనుకూలంగా ఉంటాయని 110 నుండి 120 రోజుల పంట కాల పరిమితి ఉంటుందని తెలిపారు. ఇటువంటి సదవకాశాన్ని గిరి రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని శ్రీనివాస్ కోరారు.ద

# చింతపల్లి టిడిపి మండల అధ్యక్షునిగా పూర్ణచంద్రరావు.

రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నిక.



**చింతపల్లి పెన్ పవర్ జూలై 5 :-** చింతపల్లి మండల టిడిపి అధ్యక్షునిగా కిల్లో పూర్ణచంద్రరావు రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అదేశాల మేరకు రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలలో ప్రతి మండలానికి ఒక పరిశీలకున్ని నియమించి ప్రతి పంచాయితీలో కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసి గ్రామ కమిటీలు నియమించారు. గ్రామ కమిటీల నియామకం అనంతరం శనివారం పాడేరు నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్, మాజీ శాసన సభ్యురాలు గిడ్డి ఈశ్వరి, నియోజకవర్గ పరిశీలకుడు బుద్ధా జగదీశ్, మూడు మండలాల ఎన్నికల అధికారి వెంకటరమణ, చింతపల్లి మండల పరిశీలకుడు దాసుబాబుల సమక్షంలో చింతపల్లి మండల పార్టీ అధ్యక్ష ఎన్నిక నిర్వహించగా ఆ పదవికి కిల్లో పూర్ణచంద్రరావు పేరు మాత్రమే పరిశీలనకు రాగా ఆయన ఎన్నికను పరిశీలకులు ఏకగ్రీవంగా ప్రకటించారు ఈ కార్యక్రమంలో ఆ పార్టీ సీనియర్ నాయకుడు చల్లంగి లక్ష్మణ రావు, గోల్లోరి మంగు, బందారు గంగరాజు, లోతుగెడ్డ సర్పంచ్ చింతల సునీల్, లోతు గెడ్డ, తమ్మంగుల ఎంపీటీసీ సభ్యులు పీ బాబురావు, అప్పారావు, చింతపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు రీమల ఆనందరావు, చింతపల్లి మండలంలోని 17 పంచాయితీల గ్రామ కమిటి అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, నాయకులు గెమ్మెలి అబ్బాయి నాయుడు, ఆంథ్రాబు లక్ష్మణ్, పరమేశ్వరరావు, పురుషోత్తం, సుదర్శన్, కుందూరు వెంకటరావు, యస్వంత్, కేశవ నాయుడు, అనిల్, సాయి, కృష్ణ మూర్తి, ఐ టిడిపి అధ్యక్షుడు మహేంద్ర, చింతపల్లి మండల తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జాతీయ రహదారి అప్రోచ్ రహదారులతో అవస్థలు.

- అప్రోచ్ రహదారులను పూర్తి స్థాయిలో చేయక పోవడంతో ఇబ్బంది పడుతున్న ద్విచక్ర వాహనదారులు.





**చింతపల్లిపెన్ పవర్ జూలై 5 :-** జాతీయ రహదారి విస్తరణ పనులలో భాగంగా ఎత్తైన ప్రధాన రహదారి నుంచి సమీపంలోని గ్రామాలకు వెళ్లే మార్గాలలోని అప్రోచ్ రహదారులతో ద్విచక్ర వాహన చోదకులు, పాదాచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రౌ రింతాడ గ్రామస్తుడుపండా కృష్ణ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ మన్య ప్రాంతంలో జాతీయ రహదారి విస్తరణ పనులు చేపట్టడం సంతోష దాయకం అయినప్పటికీ, ఆ ప్రధాన రహదారి నుండి పక్క గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారి మార్గమైన రౌ రింతాడ సమీపంలోని అప్రోచ్ రహదారిని అసంపూర్తిగా వదిలిపెట్టడంతో ఆటోలు, ద్విచక్ర వాహనదారులు, ప్రయాణికులు, పాదాచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

# అంగరంగ వైభోగం శ్రీ స్వామివారి స్వాతి హెూమం





- వేదమంత్రాలతో పులకించిన సింహగిరి పరవశించిన భక్తజనం
- ఆలయవర్గాలు విశేష ఏర్పాట్లు చేశారని ఇఓ వేంద్ర త్రినాథరావు

**సింహచలం, పెన్ పవర్, జూలై 5 :** శ్రీ వరహాల లక్ష్మీ నరసింహస్వామివారి దేవస్థానం, సింహాచలంలో వేదమంత్రాలతో పులకించిన సింహగిరి భక్త జనంతో కోలాహలంగా మారింది. దక్షిణ భారతదేశంలో ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న సింహచలం శ్రీవరహా లక్ష్మీనృసింహస్వామి ఆలయంలో భక్తుల కోలాహలం నెలకొంది. సింహగిరి భక్తులతో శోభాయమానంగా నిలిచింది. భక్తుల హరి నామస్మరణతో సింహగిరి పులకరించింది. సింహద్రినాధుడు జన్మనక్షత్రం స్వాతి పురస్కరించుకుని ప్రత్యక్షంగా పరోక్షంగా జంటలు స్వామివారి స్వాతి హెూమాన్ని వీక్షించారు. ఆలయ అర్చకులు తెల్లవారుజామునే సింహగిరిపై ప్రభాత ఆరాధనలు పూర్తిచేశారు. తదుపరి సుదర్శన స్వామిని ఆలయమండపంలో ఆశీనులను చేసి, ఒకవైపు సర్వాభరణాలతో గోవిందరాజు స్వామి, మరోవైపు శ్రీ సుదర్శన చక్ర పెరుమాళ్ ను వేద మంత్రాలతో మృధు మధుర మంగళ వాయిద్యాలు నడుమ శాస్త్రోక్తముగా ఆలయ స్థానాచార్యులు టిపి రాజగోపాల్ ఆధ్వర్యంలో ప్రధాన అర్చకులు శ్రీనివాసాచార్యులు పర్యవేక్షణలో ఆలయ అర్చక స్వాములు కలశారాధన, మండపం, బింభారాధనలు పూర్తి చేశారు. దేవాదాయ శాఖ కమీషనర్ రామచంద్ర మోహన్ స్వామివారి స్వాతి హెూమంలో పాల్గొని స్వామిని సేవించారు. అనంతరం భక్తులచే నృసింహ స్వామి అష్టోత్తర శతనామావళి పూజ చేయించారు. సింహద్రినాధుడునకు భక్తులు పూజలు గావించారు. ఇక అగ్ని ప్రతిష్టాపన, పంచ శుక్తాలు, నృసింహ సుదర్శన మూలమంత్రాలు అవహనం గావించారు. మహా పూర్ణాహుతి పూర్తి చేసి కలశతో ఆలయ ప్రదక్షిణ గావించారు. అందులో పవిత్ర జలాలను భక్తులకు ప్రోక్షణ గావించారు. భక్తులకు వేదపండితుల ఆశీర్వాదం అందజేసి యజ్ఞప్రసాద వితరణ అనంతరం భక్తులంతా సింహాద్రినాధుడు ను దర్శించుకుని సేవించుకున్నారు. ఆలయ ఈవో వేంద్ర త్రినాధరావు భక్తులకు ఎక్కడ ఏ విధమైన అసౌకర్యం కలగకుండా ఉద్యోగులను అప్రమత్తం చేస్తూ స్వామివారి భక్తులకు అన్ని సదుపాయాలు కల్పించారు.





# శ్రీహరిపురం ఎఫ్.ఆర్.యు ఆసుపత్రి ఫీజులు ప్రజలకు అందుబాటులో ఉంచండి

జీ.వీ.ఎం.సీ కమిషనర్ కేతన్ గార్గ్ .



**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్, విశాఖపట్నం, జూలై 5** : శ్రీహరిపురం ఎఫ్ ఆర్ యు ఆసుపత్రి ఫీజులు ప్రజలకు అందుబాటులో ఉంచి ప్రజలకు మెరుగై న వైద్య సేవలను అందించాలని జీవీఎంసీ కమి షనర్ కేతన్ గార్గ్ పేర్కొన్నారు. శనివారం జీవీ ఎంసీ ప్రధాన కార్యాలయంలోని ఆయన చాం బర్లో కోరమండల్ ఫెర్టిలైజర్స్, ఏ ఎం జి ఫౌం డేషన్ ప్రతినిధులతో శ్రీహరిపురం ఎఫ్ఆర్ యు ఆసుపత్రిని సి ఎస్ ఆర్ నిధులతో అభివృద్ధి పరుస్తూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అం దించే విధి విధానాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ శ్రీహరిపురం ఎఫ్ ఆర్ యు ఆసుపత్రిని కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబి లిటీ తో కోరమండల్ ఫెర్టిలైజర్స్, ఏ ఎం జి ఫౌండేషన్ వారు నిర్వహించేందుకు ఆసక్తితో ముందుకు రావడం సంతోషదాయకమ ని, ప్రజలకు వైద్య సేవలను అందుబాటులో ఉంచేలా తక్కువ ఫీజులు వసూలు చేయాలని, వారికి శ్రీహరిపురం ఎఫ్ ఆర్ యు ఆసుపత్రి నిర్వహణపై కొన్ని ప్రతిపాదనలను సూచించడం జరిగిందని కమిషనర్ తెలిపారు. కమిషనర్ సూచనలపై ఏఎంజీ ప్రతినిధులు వారి ఉన్నతా ధికారులతో చర్చించి త్వరలోనే విషయాన్ని మరల తెలియపరుస్తామని కమిషనర్ కు తెలిపారు. ఎఫ్ ఆర్ యు ఆసుపత్రి కి సంబం ధించిన అంశంపై గతంలో కౌన్సిల్లో చర్చించా మని దానికి అనుగుణంగా ప్రజలకు ఎఫ్ ఆర్ యు సెంటర్ లీజు అగ్రిమెంట్, ప్రజలకు అందు బాటులో ఉండేలా వైద్య సేవల యొక్క ఫీజుల వసూలు, మెరుగైన వైద్య సేవలు తదితర అంశాలపై చర్చించడం జరిగిందని కమిషనర్ తెలిపారు.

# జనసేన కోర్ కమిటీలతో పార్టీ బలోపేతం

జిల్లా కార్యదర్శి ఉల్లి సీతారాం, మండల అధ్యక్షుడు వంతల బుజ్జిబాబు





**చింతపల్లి పెన్ పవర్ జూలై 05 :** పాడేరు నియోజకవర్గంలో జనసేన పార్టీ విస్తరణ, బలోపేతానికి ప్రత్యేక దృష్టి సారించింది. పాడేరు నియోజకవర్గ ఇన్చార్జి వంపూరి గంగులయ్య ఆదేశాల మేరకు, శనివారం చింతపల్లి మండలంలోని బయలు కించంగి గ్రామంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి ఉల్లి సీతారాం, చింతపల్లి మండల అధ్యక్షుడు వంతల బుజ్జిబాబు ఆధ్వర్యంలో పటిష్టమైన కోర్ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ ఏర్పాటు పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేస్తుందని పార్టీ నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. కోర్ కమిటీ ఏర్పాటు అనంతరం, నాయకులు గ్రామంలోని ప్రజలతో మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నిత్య జీవితంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులు, ప్రభుత్వ పథకాల అమలు తీరు వంటి అంశాలపై ప్రజల అభిప్రాయాలను సేకరించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఉల్లి సీతారాం, మండల అధ్యక్షుడు వంతల బుజ్జిబాబు లు మాట్లాడుతూ, పార్టీ బలోపేతం కావాలంటే కోర్ కమిటీల ఏర్పాటు అత్యంత అవసరం అన్నారు. ఈ కోర్ కమిటీలు పార్టీకి మూల స్తంభాలుగా పనిచేస్తాయి అని, క్షేత్రస్థాయిలో ప్రజలకు, పార్టీకి మధ్య వారధులుగా ఉండి, ప్రభుత్వ పథకాలను, జనసేన పార్టీ చేపట్టే మంచి పనులను ప్రజల దృష్టికి తీసుకెళ్లే వారిగా కోర్ కమిటీ పనిచేయాలన్నారు.

ఇదేగాక ఎక్కడ సమస్య ఉంటే అక్కడ జనసేన పార్టీ ప్రజలకు అండగా నిలుస్తుంది. ప్రజల తరఫున పోరాడుతుంది అన్నారు. పార్టీ అధినేత ఉపముఖ్యమంత్రి, పవన్ కళ్యాణ్ చేపడుతున్న గొప్ప గొప్ప పనులు, ప్రజా సంక్షేమం కోసం ఆయన నిరంతరం పడుతున్న తపన గురించి క్లుప్తంగా వివరించారు. యువత, మహిళలు, అన్ని వర్గాల ప్రజలు పార్టీకి అండగా నిలబడితేనే మార్పు సాధ్యం అవుతుంది. అని స్పష్టం చేశారు. గత కొద్దికాలంగా జనసేన పార్టీ క్షేత్రస్థాయిలో తన ఉనికిని చాటుకునేందుకు చేపడుతున్న అనేక కార్యక్రమాల్లో భాగంగా ఈ కోర్ కమిటీల ఏర్పాటు జరిగిందనీ భవిష్యత్తులోనూ ఇలాంటి కమిటీల ద్వారా ప్రజలకు మరింత చేరువై, వారి సమస్యలను పరిష్కరించే దిశగా జనసేన పార్టీ ముందుకు సాగుతుందని నాయకులు పేర్కొన్నారు. ఇది పార్టీకి మరింత బలం చేకూరుస్తుందని, రాబోయే ఎన్నికల్లో పార్టీ విజయానికి ఈ కమిటీలు కీలక పాత్ర పోషిస్తాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కిముడు కృష్ణమూర్తి, పెదబరడ పంచాయితీ, నాయకుడు కూడా రామకృష్ణ, గసాడి దిలీప్, మనోహర్, కొర్ర కృష్ణ, మత్స్యరాజు, రవి, చిరంజీవి, చరణ్, చంటి, బాలు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వైయస్ జగన్ ఇచ్చిన రీకాల్ పిలుపును ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- హామీలు అమలు చేయని చంద్రబాబును రీకాల్ చేయాల్సిందే
- పార్టీతో నిమిత్తం లేకుండా జగన్ పేదలకు పథకాలు అమలుచేశారు
- కూటమి ప్రభుత్వం పథకాల ఎంపికలో పక్షపాతం చూపడం దారుణం
- ఏ ఎన్నిక వచ్చినా ఎదుర్కోడానికి సిద్ధంగా ఉండాలి
- బూత్ స్థాయినుంచి పార్టీని పటిష్టం చేసుకుందాం
- నగరాన్ని ఎంతో అభివృద్ధి చేసాం .. ప్రజల్లోకి ధైర్యంగా వెళ్దాం
- కూటమి ప్రభుత్వంలో జరిగే అన్యాయాన్ని ఎలుగెత్తి చాటుదాం
- ఏడాది కాలంలోనే పెద్దఎత్తున వ్యతిరేకత తెచ్చుకున్న ఘనత కూటమి ప్రభుత్వానిదే
- వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం గల్లంతు కావడం ఖాయం
- సిటీ వైయస్ఆర్సీపీ విస్తృతస్థాయి సమావేశంలో మాజీ ఎంపీ భరత్




**రాజమహేంద్రవరం :పెన్ పవర్** హామీలు నిలబెట్టుకోలేని చంద్రబాబును రీకాల్ చేయాలంటూ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపును బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని వైయస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ పిలుపునిచ్చారు. ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో చంద్రబాబు ఎప్పుడూ శ్రద్ధచూపలేదని , అదేవిధంగా మొన్నటి ఎన్నికల్లో అబద్ధపు హామీలు ఇచ్చి మరోసారి ప్రజలను మోసం చేసారని ఆయన అన్నారు. భరత్ ఆధ్వర్యంలో స్థానిక వి ఎల్ పురం మార్గాని ఎస్టేట్ లోని సిటీ వైయస్ఆర్సీపీ కార్యాలయంలో భరత్ ఆధ్వర్యంలో రాజమండ్రి సిటీ వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం జరిగింది.

ఈసందర్బంగా మాజీ ఎంపీ భరత్ మాట్లాడుతూ గత ఎన్నికల సందర్భంగా చంద్రబాబు ఇచ్చిన హామీలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కార్యకర్తల దృష్టికి తీసుకువచ్చారు. హామీలు ఇవ్వడం వాటిని నెరవేర్చకపోవడం చంద్రబాబుకి కొత్తకాదన్నారు. 2014ఎన్నికల్లో జాబ్ కావాలంటే బాబు రావాలి అనే నినాదం ఇచ్చి గాలికి వదిలేశారని, అలాగే మొన్నటి ఎన్నికల్లో కూడా సూపర్ సిక్స్ తో సహా ఎన్నో హామీలు ఇచ్చి నెరవేర్చడం లేదని భరత్ అన్నారు. సమాజంలో పేదవాళ్ళు మంచి స్థానంలో ఉండాలని జగన్మోహన్ రెడ్డి కాంక్షించి పేదలు, బడుగు బలహీన వర్గాలకు పెద్దపీట వేస్తూ పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసారని ఆయన అన్నారు. 2019నుంచి 2024వరకు దేశంలో ఎక్కడా లేనివిధంగా ఎన్నో సంక్షేమ పథకాలను జగన్ అమలు చేసారని భరత్ చెప్పారు. పార్టీ చూడకుండా పేదవాళ్ళు అయితే చాలు పథకాలను వర్తింపజేశారని ఆయన అన్నారు. తనుచనిపోయిన తర్వాత తన తండ్రి ఫోటో పక్కన తన ఫోటో కూడా ఉండాలన్న ఉద్దేశ్యంతో జగన్ అందరినీ ఒకేలా చూసారని భరత్ పేర్కొన్నారు. ప్రస్తుతం చంద్రబాబు ఎన్నికల హామీలు నెరవేర్చకపోవడమే కాకుండా ఉన్న పథకాల్లో కూడా పార్టీ ని బట్టి అమలు చేస్తున్నారని ఆయన విమర్శించారు. ఈ వివక్షతను నిరసించాలన్నారు.

తన హయాంలో రాజమండ్రి రూపురేఖల్ని మారుస్తూ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను జగన్ సహకారంతో చేయగలిగామని భరత్ అన్నారు. 2019కి ముందు రాజమండ్రి ఎలా ఉందో, తన హయాంలో ఎలా ఉందో అర్థం అందరికీ తెలుసునన్నారు. అయితే రాష్ట్రవ్యాప్తంగా ఈవీఎం ప్రభావం కావచ్చు, తెలుగుదేశం పార్టీ చేసిన దుష్ప్రచారం కావచ్చు , టిడిపితో పవన్ కళ్యాణ్, బిజెపి కలిసి వైయస్ఆర్సీపీపై దాడి చేసిన విధానం వలన కావచ్చు 2024లో కూటమి ప్రభుత్వానికి అధికారం వచ్చిందని ఆయన అన్నారు. , అయితే ఏడాది కాలంలో ఇంతవ్యతిరేకత వచ్చిన ప్రభుత్వం కూడా దేశంలో ఎక్కడా లేదని భరత్ అన్నారు. పథకాల పేర్లు మార్చినంత మాత్రాన ప్రజలు వాస్తవాలు మరిచిపోరని ఎందుకంటే ఆరోగ్యశ్రీ అంటే డా వైఎస్సార్ పేరే గుర్తుకి వస్తుందని, ఫీజు రీ ఇంబర్స్ మెంట్ కూడా డా వైఎస్ గుర్తొస్తారని, అలాగే అమ్మవడిని తల్లికి వందనంగా మార్చినా సరే, వైయస్ జగన్ మోహన్ రెడ్డి గుర్తొస్తారని భరత్ అన్నారు.

ఏ ఎన్నిక వచ్చినా వైయస్ఆర్సీపీ గెలుపే ధ్యేయంగా పనిచేద్దామని, ఎట్టి పటిస్థితుల్లో రాజమండ్రిలో వైయస్ఆర్సీపీ గెలిచేలా చేద్దామని పొరపాట్లు ఏమైనా ఉంటె సరిదిద్దుకుని అందరూ ఐక్యంగా పనిచేద్దామన్నారు.

ఈసందర్బంగా భరత్ మాట్లాడుతూ వార్డు ప్రెసిడెంట్లు, వార్డు ఇంచార్జి, పార్టీ అనుబంధ విభాగ ప్రెసిడెంట్లు అందరూ కల్సి ప్రతి వార్డులో పార్టీని పటిష్టం చేసుకుందామని అన్నారు. సిటీ నియోజక వర్గంలో ప్రతి వార్డులో 10మందితో కమిటీ అలాగే ప్రతి బూతులో పదిమందితో కమిటీ ఉండేలా చేసుకుందామని తద్వారా అన్ని బూతుల్లో కల్పి 2,350మంది నిఖార్సైన కార్యకర్తల బలం ఉంటుందని భరత్ అన్నారు. వార్డులను పటిష్టం చేసుకుని పార్టీ పిలుపు ఇచ్చిన అన్ని కార్యక్రమాలను జయప్రదం చేస్తే, రాబోయే కార్పొరేషన్ ఎన్నికలలో పోటీచేయాలను కునే వార్డు ఇంచార్జికి అవకాశం కల్పిస్తామని ఆయన హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. వార్డుల్లో, బూత్ లలో కమిటీలు ఉంటాయి కనుక ఎన్నికలకు వెళ్లడం సులభంగా ఉంటుందన్నారు. గత సార్వత్రిక ఎన్నికల్లో పటిష్టమైన క్యాడర్ ఉన్నా సరే, టిడిపి చేసిన దుష్ప్రచారం కారణంగా గానీ, ఈవీఎం ల వలన కానీ ఇబ్బంది పడ్డామని, అయితే ఒక వార్డుకి 60,70మందితో పటిష్టంగా కేడర్ నిర్మాణం చేసుకుంటే ఎలాంటి ఇబ్బంది ఉండదన్నారు.

**అబద్ధాలతో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు: వైయస్ఆర్సీపీ శ్రేణులకు మాజీ మంత్రి చెల్లుబోయిన వేణు**

సంక్షేమం అంటే ఏమిటో తన పథకాల ద్వారా అమలు చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డిదేనని అన్నారు. కూటమి ప్రభుత్వం హామీలు అమలుచేయక పోవడాన్ని నిరసిస్తూ వైయస్ జగన్ ఇచ్చిన పిలుపు మేరకు బాబు స్యూరిటీ మోసం గ్యారంటీ అంటూ క్షేత్ర స్థాయిలో ప్రజలకు వాస్తవాలు వివరించే ప్రక్రియను ఐదువారాల్లో పూర్తిచేయాలని సూచించారు. వైయస్ జగన్ అమలుచేసిన పథకాలు అమలుతో పాటు అదనంగా కొన్ని పథకాలు ఇస్తామని చెప్పిన చంద్రబాబు అధికారంలోకి వచ్చి 13నెలలు అయినా అమలు చేయడం లేదన్నారు. హామీలు అమలుచేయకుండా మోసం చేయడం దారుణమన్నారు. ఆరోగ్యశ్రీ, ఫీజు రీఎంబర్స్ మెంట్ వంటి పథకాల ద్వారా డా రాజసుఖరరెడ్డి, అమ్మవడి, వాహనామిత్ర వంటి నవరరత్నాల ద్వారా జగన్ ప్రజల్లో నిలిచారని అన్నారు. హామీలు చేయకుండా చంద్రబాబు ప్రజలను మోసం చేసారని, అందుకే జగన్ చేసిన కార్యక్రమాలను ప్రజలు తలచుకుంటున్నారని అన్నారు. జగన్ ప్రభుత్వంలో నాయకులు గానీ, కార్యకర్తలు గానీ స్వార్ధంతో ఆలోచించి ఏ కార్యక్రమం చేయలేదని చెల్లుబోయిన వేణు స్పష్టంచేసారు. అందరికీ పథకాలను వర్తింపజేసామన్నారు. కావాలని పనిగట్టుకుని వైయస్ఆర్సీపీ నాయకులమీద నిందలు మోపుతున్నారని ఆయన వాపోయారు. రేషన్ బియ్యం హాస్టల్ పిల్లలు తినడానికి పనికి రావని సాక్షాత్తూ ప్రస్తుత ప్రభుత్వంలో కేబినెట్ మంత్రి చెప్పారని వేణు గుర్తుచేసారు. మరి పిల్లలకు పనికిరాని బియ్యం పెద్దలకు పనికొస్తాయా అని ప్రశ్నించారు. మళ్ళీ అదే బియ్యం అమ్మేసుకుని ఎగుమతి చేసేస్తున్నారని నిందలు మోపుతున్నారని ఆయన వాపోయారు. పనికారని బియ్యాన్ని రేషన్ ద్వారా ఎందుకు పంచుతున్నారని నిలదీయాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపు నిచ్చారు. ప్రజలను తప్పుదోవ పట్టించేలా వ్యవహరిస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజలు తగిన ట్రీట్ మెంట్ ఇస్తారని ఆయన అన్నారు. ప్రతిపక్షంగా ప్రజాపక్షం వహిస్తున్నామని వేణు స్పష్టంచేసారు. నిజాలు ప్రజలకు చెబుతున్న సాక్షి ఛానల్ రాకుండా చేస్తున్నారని, అయితే కేబుల్ బిల్లు కోసం వచ్చేవారికి సాక్షి ఛానల్ చూపించకపోతే బిల్లు చెల్లిచేది లేదని స్పష్టంగా చెప్పాలని వేణు అన్నారు.

రాజమండ్రి అబ్జర్వర్, మాజీ ఎమ్మెల్యే తిప్పల గురుమూర్తి రెడ్డి , బిసి సంఘాల జె ఏసీ నాయకుడు మార్గాని నాగేశ్వరరావు, చందన నాగేశ్వర్, తదితరులు మాట్లాడారు. ఈసందర్బంగా బాబు స్యూరిటీ మోసం గ్యారంటీ ప్రచారం కోసం చంద్రబాబు రీకాలింగ్ క్యూ ఆర్ కోడ్ పోస్టర్ లను ఆవిష్కరించారు.

# ఇంటిగ్రేటెడ్ క్రిమినల్ జస్టిస్ సిస్టం 2.0





- ఏపీ జైలు శాఖ ఐజి ఇండ్ల శ్రీనివాసు.ను కమిటీ ఆన్ ఆడిట్ ఆఫ్ టెక్నాలజీ ఇన్ ప్రిజన్స్ చైర్మన్ గా నియమించిన కేంద్రం
- జైళ్లలో అత్యాధునికరణ పనులకు శ్రీకారం, కేంద్ర ప్రభుత్వం పోలీస్, న్యాయవ్యవస్థ జైల్ శాఖ అనుసంధాన ప్రక్రియ

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం, జూలై 5:** కేంద్ర ప్రభుత్వం పోలీస్ న్యాయవ్యవస్థ జైల్స్ సౌజన్యంతో ఇంటిగ్రేటెడ్ క్రిమినల్ జస్టిస్ సిస్టం 2.%ూ% తో కేంద్ర ,రాష్ట్ర జైళ్లలో అత్యాధునిక టెక్నాలజీ వ్యవస్థ కు శ్రీకారం వివరాలు తెలియపరిచిన ఆంధ్రప్రదేశ్ జైలు శాఖ ఐజి ఇండ్ల శ్రీనివాస్. విశాఖ కేంద్ర కారాగారం లో విలేకరులతో మాట్లాడుతూ. రాష్ట్రంలో ఉన్న జైళ్లలో సూపరిండెంట్లకు14 లాప్టాప్ 108 కంప్యూటర్లు ప్రింటర్లు స్కానర్లు మంజూరు చేయడం జరిగిందని,జిల్లా,కేంద్ర, మహిళల కారాగారాల సూపరిండెండెంట్ లకు14 లాప్టాప్ లు, కంప్యూటర్లు ఇవ్వడం జరిగిందని, ఖైదీలకు సంబంధించిన సమాచారాన్ని నిక్షిప్తపరిచి సెంట్రల్ మినిస్ట్రీ ఆఫ్ ఎఫైర్స్ కి అనుసంధానం చేయడం జరుగుతుందని సమాచార సౌలభ్యత కోసం వీటిని అనుసంధానం చేయడం జరుగుతుందని అన్నారు. ముఖ్యంగా ఈ ప్రక్రియ ద్వారా సాంకేతికతను పరిపాలనను అనుసంధానం చేసే దిశగా ఈ ఆధునిక ప్రక్రియను వాడుకులోకి తీసుకుని రావడం జరుగుతుందని, తద్వారా సమాచార సేకరణ సమాచార క్రమబద్ధీకరణ సమాచార నిల్వలకు సంబంధించి అత్యంత గోప్యంగా వీటిని ఉంచడం జరుగుతుందని దానికోసం ఈ నూతన అత్యాధునిక వ్యవస్థను ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. ఈ వ్యవస్థ ద్వారా వ్యక్తిగత పూర్తి సమాచారాన్ని పొందుపరచడం అవసరాన్ని బట్టి ఆ వ్యక్తి యొక్క పూర్తి సమాచారాన్ని తెలుసుకోవడం అవ్వడానికి వ్యవస్థ ఉపయోగపడుతుందని, ఖైదీలు యొక్కప్రతి ఒక్కరి వ్యక్తిగత సమాచారం దేశం మొత్తం అధికారులకు తెలుస్తుందని తద్వారా సమయము సమాచారము అత్యంత వేగవంతంగా చేరవేయడం జరుగుతుంది. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం దేశం లో రాష్ట్రాలు ఉన్న సీసీ కెమెరాలు వ్యవస్థ వాటి యొక్క పనితీరు మొత్తం కూడా ఎంతవరకు వీటిని వినియోగంలోనికి తీసుకుని వచ్చారు అన్నది కేంద్రం ఆడిట్ కమిటీని వేసింది ఇందులో నలుగురు జైలు శాఖ అధికారులు,ఇద్దరు బి పి ఆర్ డి అధికారుల మినిస్ట్రీ ఆఫ్ హోమ్ ఎఫైర్స్ నివేదిక మేరకు నియమించడం జరిగిందని, కమిటీ ఆన్ ఆడిట్ ఆఫ్ టెక్నాలజీ ఇన్ ప్రిజన్స్ చైర్మన్ ఇండ్ల శ్రీనివాసు ను నియమించింది.

ఇందులో 20 రాష్ట్రాలను ఎంపిక చేయడం జరిగిందని ఈనెల 20 నుండి 20 రాష్ట్రాలలో కమిటీ ఐదు నెలల పాటు పర్యటించి ఇదే సంవత్సరం డిసెంబర్ నెలలో నివేదిక ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ పర్యటనలో సీసీ కెమెరాలు, బయోమెట్రిక్, కెమెరా యొక్క క్వాలిటీ ఫిక్సెల్స్ టెక్నికల్గా వాటి యొక్క పనితనం కెమెరా ఎంత పరిధిలో వీడియో క్యాప్చర్ చేయడం జరుగుతుంది అనే అంశాలను, పర్యటనలు ఎంపిక చేసిన జైల్ల నే కాకుండా నిర్ణయం మేరకు వేరే ప్రాంతాలను కూడా ఉన్న జైలను కూడా సందర్శించడం జరుగుతుందని,ముఖ్యంగా ఇ – ప్రిజన్స్ ఇ –సిస్టం పనితీరు క్యాప్చర్ చేస్తున్న డేటా రక్షణ చర్యలు సీసీ కెమెరా పనితీరు మొదలగు అంశాలపై పర్యవేక్షణ ఉంటుందని వీటిలో గ్రేడ్లు ఉంటాయని ఉత్తమ గ్రేడ్ కనబరిచిన జై లను కూడా గుర్తించడం జరుగుతుందని తెలియజేశారు.

# సుపరిపాలనలో తొలి అడుగు

## ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం లో పాల్గొన్న రాష్ట్ర కార్యదర్శి బోండా జగన్నాథం





**గాజువాక :పెన్ పవర్, జూలై05** జివియంసి87వ వార్డు పరిధిలో ప్రభుత్వం ఎర్పడి ఏడాది పాలనలో భాగంగా రాష్ట్ర పార్టీ ఆదేసంసారం సుపరిపాలనలో తొలి అడుగు సిద్ధార్థ నగర్లో రాష్ట్ర కార్యదర్శి స్థానిక వార్డ్ కార్పొరేటర్ బొండా జగన్నాథం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిధులు వార్డు నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి ఏడాది పాలనలో అర్హులకు అందుతున్న సంక్షేమ పథకాలు వివరాలు మరియు ప్రభుత్వ పాలనపై అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షులు సాగి విజయరామరాజు, మాజీ హాస్పిటల్ కమిటీ చైర్మన్ రాజన్ రాజు, జాన్ రమేష్,బలిరెడ్డి నాగేశ్వరావు, దాలయ్య, ఏటీయన్ మూర్తి, పోతల కృష్ణ, సుందర్ సునీల్,సత్యనారాయణ, మూర్తి, సిద్ధార్థ నగర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం అంటేనే ప్రజల ప్రభుత్వం: విశాఖ ఎం.పీ భరత్





- విశాఖ ఉత్తరం లో ఇంటింటికీ "సుపరిపాలనకు తొలి అడుగు ఎం.పీ.భరత్
- ఎంపీ తో పాటు పాల్గొన్న విశాఖ పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు గండి బాబ్జీ

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జూలై 5** :కూటమి ప్రభుత్వం అంటే ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం కృషి చేసే ప్రభుత్వం అని విశాఖపట్నం ఎంపీ భరత్ తెలిపారు. ఆయన ఈరోజు విశాఖ ఉత్తర నియోజకవర్గంలోని 48వ మరియు 49వ వార్డులలో "సుపరిపాలనకు తొలి అడుగు" కార్యక్రమంలో ఇంటింటికీ తిరుగుతూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ప్రతి ఇంటా ప్రజలందరూ ఒకటే మాట అంటున్నారు %-% కూటమి ప్రభుత్వం అభివృద్ధిని ఒక వైపు, సంక్షేమాన్ని మరోవైపు సమతుల్యంగా ముందు కు తీసుకెళుతోంది. ఇది నిజమైన ప్రజా పాలన కు ఉదాహరణ" అని అన్నారు. అలానే ఇటీవల విజయవంతంగా నిర్వహించిన "తల్లికి వందనం" కార్యక్రమం ప్రజల మద్దతుతో ఎంతటి ఘన విజయాన్ని సాధించిందో అందరికీ తెలిసిందే అని పేర్కొన్నా రు. రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకా లు, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయ డంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా నిమగ్నమ వుతుందని అన్నారు.

ఈ కార్యక్రమానికి పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు గండి బాబ్జీ, వార్డు నేతలు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు విశేషంగా హాజరయ్యారు.